
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
20
బుధవారం 3 జనవరి 2018



మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.5 । కనిష్ఠం 13.3



జిల్లా కలెక్టర్‌గా శ్రీ దేవసేన

- ఎట్టకేలకు జిల్లాకు పూర్తి స్థాయి కలెక్టర్
- జిల్లాకు కలెక్టర్ సుపరిచితురాలే..

(ఆంధ్రజ్యోతి , పెద్దపల్లి)

16

- కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి కలుషితం కాకుండా చర్యలు...
- జనగామ వద్ద సింగరేణి ఆధ్వర్యంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్
- కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాత ఎస్టీపీ పునరుద్ధరణకు ప్రణాళికలు

'ఖని'లో నాలాల మళ్లింపు..



పైవింక్లయిన్ నాలా



మల్కాపురం ఎస్టీపీ(ఫైల్)

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతో గోదావరి నదిలో నీరు నిల్వ ఉంటుంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు, విద్యుత్ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు గోదావరి నదిలోనే కలుస్తుండడంతో కలుషితమవుతోంది. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం నిల్వ ఉన్న నీటిలో విషపూరిత జలాలు కలిస్తే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. మల్కపురం వద్దనున్న సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ను వినియోగంలోకి తీసుకురావాలని కార్పొరేషన్ భావిస్తోంది.

-కోల్‌సిటీ

16



కలుషితంలో గోదావరినది

కన్న కొడుకును కడతేర్చిన తల్లి

- అసభ్యంగా ప్రవర్తించి అమ్మ చేతిలో హతం..
- సైకో ప్రవర్తనతో విసిగి రోకలి బండతో దాడి..
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ అపూర్వరావు

- మంథని

2



దినేష్(ఫైల్)



తొలి మహిళ ఉపాధ్యాయురాలు

సావిత్రిబాయి

- నేడు సావిత్రిబాయి పూలే 187వ జయంతి

-పెద్దపల్లి కల్చరల్

వివరాలు 8లో

మోక్షమెప్పుడో...?

- నాలుగేళ్ళలో రెండుసార్లు శంకుస్థాపన
- పనులకు నోచుకోని మున్సిపల్ భవనం
- శిథిలావస్థలో పురాతన భవనం
- నిర్వహణకు ఇబ్బంది పడుతున్న సిబ్బంది

పెద్దపల్లి మున్సిపల్ భవన నిర్మాణానికి ఇద్దరు మంత్రులు రెండు సార్లు శంకుస్థాపన చేసినా పనులకు అతీగతీ లేకుండా పోయింది... 2011లో పెద్దపల్లిని అప్‌గ్రేడ్ చేస్తూ నగరపంచాయతీగా ప్రకటించింది. నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు కేటాయించగా అప్పటి మంత్రి శ్రీధర్‌బాబు 2013లో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2017లో మంత్రి కల్వకుంట్ల తారకరామరావు మరోసారి శంకుస్థాపన చేశారు. నగర పంచాయతీ అప్‌గ్రేడ్‌గా మారి మున్సిపల్ హోదాకు వచ్చింది. అయినా భవనం పనులు ముందుకు సాగడం లేదు.. ఇప్పటికైనా పనులు ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

- పెద్దపల్లి టౌన్

3



శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణలో పారదర్శకం

కరీంనగర్ క్రైం, జనవరి 2 : వివిధ రకాల నేరాల్లోని నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు నిందితులకు ఎస్కార్ట్ నిర్వహణలో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేశారు. వివిధ రకాల్లోని నేరాల్లో నిందితులకు ప్రభుత్వం తరఫున పోలీసు శాఖ వాహనాల్లోనే న్యాయస్థానాలకు తరలిస్తామని పేర్కొన్నారు.

కొదురుపాకలో ఆన్‌లైన్ మోసం

బోయినపల్లి, జనవరి 2: బోయినపల్లి మండలం కొదురుపాకకు చెందిన ఓ మహిళకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి ఆన్‌లైన్‌లో హ్యాక్ చేసి డబ్బులు దండుకున్నట్లు ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపారు. కొదురుపాకకు చెందిన బాలగోని జ్యోతికి డిసెంబర్ 29న గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలను సేకరించాడు. దీంతో జ్యోతి ఖాతా రూ. 40 వేలు, 30వ తేదిన రూ. 37 వేలను దండుకున్నాడు. మోసపోయిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కన్న కొడుకును కడతేర్చిన తల్లి

- అసభ్యంగా ప్రవర్తించి అమ్మచేతిలోనే హతం
- సైకో ప్రవర్తనతో విసిగి రోకలి బండతో దాడి..
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ అపూర్వరావు

మంథని, జనవరి 2: చిన్నప్పటి నుంచి క్రమ శిక్షణరహితంగా పెరుగుతూ.. చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు.. విచక్షణ కోల్పోయి.. తల్లితో అసభ్యంగా ప్రవర్తించి.. చివరకు ఆమె చేతిలోనే హతమైన ఘటన మంగళవారం మంథనిలో సంచలనం రేపింది. మంథని సీఐ నటేష్‌గౌడ్ కథనం ప్రకారం.. స్థానిక ఎరుకలగూడెంలోని పోస్టాఫీసుకు సమీపంలో నివాసం ఉంటున్న ఈర్నాల రేణుక సోమవారం రాత్రి జరిగిన ఘర్షణలో తన కొడుకు దినేష్ (26)ను రోకలి బండతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దినేష్ కొంత కాలంగా మద్యం, గంజాయి సిగరేట్లకు, ఇతర చెడు వ్యసనాలకు బానిసగా మారి సైకోలా ప్రవర్తించినట్లు తెలిపారు. ఇంట్లో తరుచూ విచక్షణరహితంగా ఘర్షణకు దిగడం, అందరిని చంపుతానని బెదిరించడం తోపాటు డబ్బు కావాలని, వివిధ రకాలుగా వేధింపులకు దిగేవాడని తెలిపారు. ఏడాది క్రితం ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం దినేష్ తండ్రి లక్ష్మణ్ మృతి చెందడంతో ఇంట్లో తల్లి రేణుక, సోదరుడు హరీష్‌తో కలిసి దినేష్ ఉంటున్నారు. ఈక్రమంలో సోమవారం రాత్రి దినేష్ ఘర్షణకు దిగడం, తల్లి రేణుక పట్ల అసభ్య ప్రవర్తించడంతో ఆమె అగ్రహం ఆపుకోలేక రోకలి బండతో తలపై బాదడంతో దినేష్ మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి అన్న హరీష్ ఫిర్యాదు మేరకు, తల్లి రేణుకను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తెలిపారు.



వివరాలు సేకరిస్తున్న ఏసీపీ అపూర్వరావు

వేర్వేరు కారణాలతో నలుగురి ఆత్మహత్య

వేర్వేరు కారణాలతో మంగళవారం నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెంలో జీవితంపై విరక్తి చెంది యువకుడు, మల్లాపూర్ మండలం సిరిపూర్‌లో బావిలో దూకి వృద్ధురాలు, వీణవంక మండలం చల్లూరులో కిరోసిన్ పోసుకొని వివాహిత, రామడుగు మండల కేంద్రంలో కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నారు.



అనూష మృతదేహం

మానకొండూర్, జనవరి 2: మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామానికి చెందిన సీత రాధమ్మ, రాజయ్యలకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు సీత శివకుమార్ (24) అనే యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. శివకుమార్ టీటీసీ పూర్తి చేసి టెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి డీఎస్సీకి సిద్ధం అవుతున్నాడు. మానసికంగా ఆరోగ్యం సరిగా లేక చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్న జీవితంపై విరక్తి చెంది ఆరు నెలలుగా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినట్లు, నాకు కర్మఖాండ పెట్టవద్దని అవయవాలను దానం చేసినట్లయితే నాఆత్మకు శాంతి చేకూరుతుందని సూసైడ్ నోట్‌లో రాసినట్లు తెలిపారు. తల్లి రాధమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.



ఉరివేసుకున్న శివకుమార్

బావిలో దూకి వృద్ధురాలు..

మల్లాపూర్ జనవరి 2: మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సోమ సత్తమ్మ(60) అను వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేక పోవడంతో గ్రామ శివారులోని కాసరపు లచ్చగౌడ్ వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



సత్తమ్మ మృతదేహం

కిరోసిన్ పోసుకొని వివాహిత

వీణవంక, జనవరి 2: మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంపుల సుమలత (28) అనే వివాహిత కిరోసిన్ పోసుకొని మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం కొంత కాలంగా భర్త వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

కడ్పునొప్పి భరించలేక విద్యార్థిని

రామడుగు: మండలం కేంద్రానికి చెందిన ఈరెల్ల అనూష(15)అనే విద్యార్థిని కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంది. మాడల్ స్కూల్‌లో ఎనిమిదో తతరగతి చదువుతున్న అనూష కడ్పునొప్పితో బాధతో స్కూల్‌కు సరిగా వేళ్లలేక పోయేది. ఈ క్రమంలో సోమవారం స్కూల్ సక్రమంగా వెళ్లాలని కుటుంబ సభ్యులు మందలించడంతో సాయంత్రం క్రిమి సంహారక మందుతాగి కిందపడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి గంగారాజు తెలిపారు.

కారు-ట్రాక్టర్ ఢీ: ఇద్దరికి గాయాలు



ధ్వంసమైన కారు

చందుర్తి, జనవరి 2: చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గోలి కరుణాకర్ కుటుంబసభ్యులతో తమ కారులో వేములవాడకు వెళ్తుండగా మూడపల్లి బస్టాండ్ సమీపంలోని కల్వర్డుపై నుంచి కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపైకి రావడంతోనే వేములవాడ నుంచి చందుర్తి వైపునకు వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ సంఘటనలో ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్న టి. శ్రీనివాస్ అనే మేస్త్రి ఎగిరి కిందపడడంతో తలకు తీవ్ర గాయం కాగా డ్రైవర్ నాగరాజు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గాయపడిన శ్రీనివాస్ అనే కూలీ మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఐదు నెలల క్రితం కాలువ పనులు చేయడానికి వచ్చినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి చందుర్తి సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐ మల్లేశ్‌గౌడ్‌లు చేరుకొని ప్రమాదం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

తిమ్మాపూర్, జనవరి 2: మండలంలోని నుస్తులాపూర్ గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై వాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసుల కథనం ప్రకారం.. గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన చిలువేరు తిరుపతి (48) సంవత్సరాలు సోమవారం రాత్రి మహేంద్ర సుప్రా టీఎస్ 02 యుబీ 7885 నంబర్ గల వాహనంలో దిన పత్రికలను ఎప్పటిలాగే గజ్వేల్‌కు తీసుకెళ్తున్న క్రమంలో రాత్రి 2గంటల సమయంలో నుస్తులాపూర్ గ్రామానికి సమీపంలో రాజీవ్ రహదారికి పక్కన ఉన్న కల్వర్టుకు వాహనం అదుపుతప్పి ఢీకొంది. దీంతో తి రుపతికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనాయి. అధికంగా రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ తిరుపతి తెల్లవారు జామున మృతిచెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

స్వగ్రామంలో విషాదం

గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయామని కన్నీరు మున్నీరయ్యారు. దీందో గ్రామంలో విషాదం నెలకొంది.



మృతిచెందిన బొజ్జ శ్రీనివాస్

వర్ధవల్లిలో ఒకరు..

బోయినపల్లి, జనవరి 2: బోయినపల్లి మండలం వర్ధవల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. వివరాల ప్రకారం బోయినపల్లికి చెంది న బొజ్జ శ్రీనివాస్, మరో యువకుడు కార్తీక్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై కొదురుపాక వైపు వెళ్తున్నాడు. అయితే వర్ధవల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నుంచి గుర్తుతెలియని వ్యక్తి టీ వీఎస్ ఎక్సెల్‌పై వస్తుండగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపారు.

నేర వార్తలు

అత్యాచారయత్నం కేసులో ఇరువురి అరెస్టు

ఇల్లందకుంట, జనవరి 2: మండలంలోని చిన్నకోమటిపల్లి, పాతర్లపల్లి గ్రామాలకు చెందిన ఇరువురిపై మంగళవారం అత్యాచారయత్నం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అనుమాళ్ల నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన మూడేడ్ల భద్రయ్య, పాతర్లపల్లి గ్రామానికి చెందిన కొడారి దేవేందర్‌లు నవంబర్‌లో అదే గ్రామానికి చెందిన వివాహితులపై అత్యాచారయత్నం చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి, వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆకస్మాత్తుగా కిందపడి గొర్రెల కాపరి మృతి

సారంగాపూర్, జనవరి 2 : మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మ్యాకల రాయమల్లు(45) అనే గొర్రెల కాపరి మంగళవారం రోజువారిలాగానే గొర్రెలను మేపడానికి అడవికి వెళ్లగా ఆకస్మాత్తుగా కింద పడి మృతిచెందాడు. కొంతసేపటికి తోటి కాపరులకు కనిపించకపోవడంతో వెతకగా మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడికి భార్య శంకరవ్వ, కుమారుడు రాము, కూతురు మల్లేశ్వరి ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రణధీర్ కుమార్ తెలిపారు.

ముగ్గురిపై రేప్ కేసు నమోదు

జగిత్యాల టౌన్, జనవరి 2 : జగిత్యాల రూరల్ మండలం హస్నాబాద్ గ్రామంలో ఇటీవల ఓ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిందంటూ ప్రచారం జరిగింది. దీనిపై జగిత్యాల పట్టణ పోలీసులు పూర్తి విచారణ చేపట్టారు.

మంగళవారం కొంత మంది గ్రామస్థులు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఓ యువతిపై ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చేసినట్లు ఫిర్యాదు చేశారు. టౌన్ సీఐ ప్రకాశ్, ముగ్గురు యువకులపై గ్యాంప్ రేప్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పదమూడు మంది మందుబాబులకు జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జనవరి 2 : మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో పదమూడు మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లికుదురుకు చెందిన శివరాత్రి తిరుపతి, సుభాష్‌నగర్‌కు చెందిన నాగిని రాజేష్ ఖన్నా, నారాయణపూర్‌కు చెందిన ఊర రఘులకు రెండు రోజులు, మానకొండూర్‌కు చెందిన రామగిరి రాజులకు ఒక రోజు జైలుశిక్ష జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మరో ఎనిమిది మందికి జరిమానా విధించారు. మొత్తం పదమూడు మంది మందుబాబులకు 27,800 రూపాయల జరిమాన విధించారు.

నాలుగేళ్లలో రెండు సార్లు శంకుస్థాపన

పెద్దపల్లిటౌన్, జనవరి 2: పెద్దపల్లి మున్సిపల్ భవన నిర్మాణానికి ఇద్దరు మంత్రులు వివిధ శాఖల హోదాల్లో రెండు సార్లు శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీగా ఉన్న పెద్దపల్లి, నగర పంచాయతీగా మారి ఆ తరువాత థర్డ్ గ్రేడ్ మున్సిపల్‌గా ఏర్పడింది. పరిపాలన మాత్రం శిథిలావస్థలో ఉన్న భవనం నుంచే కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ పరిస్థితి అలాగే ఉంది.

పెద్దపల్లిని 2011లో నగరపంచాయతీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. నగర పంచాయతీ ఎన్నికలు జరగక పోవడంతో అధికారులు, సిబ్బంది పాలనను కొనసాగించారు. నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం అభివృద్ధి నిధుల నుంచి రెండు కోట్ల రూపాయలను కేటాయించారు. పౌర సరఫరాల శాఖ, శాసనసభ వ్యవహా రాల మంత్రి శ్రీధర్‌బాబు జూన్ 9, 2013న నగర పంచాయతీ ఆవరణలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు మాత్రం మొదలు కాలేదు. నిధులు వెనుకకు వెళ్లినట్లు అప్పటి అధికారులు చెప్పుకు వచ్చారు. అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజుల్లోనే పంచాయతీ రాజ్ శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు పెద్దపల్లిలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆ సందర్భంగా నగరపంచాయతీ చైర్మన్ ఎలువాక రాజయ్య, నగరపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం పరిస్థితిని వివరించారు. స్పందించిన మంత్రి కేటీఆర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మరో మూడేళ్ల తర్వాత పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు 31 మార్చి, 2017లో పెద్దపల్లి పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మూడు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అయినప్పటికీ మున్సిపల్ భవనం నిర్మాణానికి నోచుకోలేదు.



మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించిన శిలాఫలకం



మంత్రి కేటీఆర్ ప్రారంభించిన శిలాఫలకం

పాత భవనం నుంచి సమావేశ మందిరానికి

పూర్వ కాలంలో కట్టిన భవనం పెచ్చులూడి పోవడం, వర్షం పడితే ఉర్వడం లాంటి ఇబ్బందులు ఏర్పడడంతో ఇటీవల మున్సిపల్ కార్యాలయాన్ని సమావేశ మందిరానికి మార్చారు. హాలును పార్టీషన్లుగా చేసి శాఖల వారీగా కేటాయించారు. ఉద్యోగి కూర్చొని ఉంటే పనులపై వెళ్లినవారు నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి సంబంధించిన కార్యక్రమాలు, సమావేశాలను అమర్ చంద్ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నారు.

పది రోజుల్లో పనులు ప్రారంభిస్తాం..

మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య



ప్రభుత్వ పరంగా ఏలాంటి ఇబ్బందులు లేవు. టెక్నికల్ సాంక్షన్ వచ్చింది. నిధులు కూడా ఉన్నాయి. ఆర్అండ్‌బీ స్థలంలో కార్యా లయ భవనం కట్టేందుకు కమిటీ నిర్ణయించింది. 10 రోజుల్లో పనులు మొదలుపెడతాం.

సంక్షిప్త సమాచారం

‘క్షేత్రస్థాయిలో వరి ప్రదర్శన కేంద్రాలు’

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలలో క్షేత్రస్థాయి వరి ప్రదర్శన కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వారు మంగళవారం మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొప్పుల సత్యనారాయణ వ్యవసాయ భూమిలో మట్టి నమునాలను సేకరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతు వ్యవసాయ భూమిలో 19 రకాల వరి విత్తనాలు వేసి ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కొప్పుల సత్యనారాయణ గత కొంతకాలంగా వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తున్న సందర్భంగా ఆయన భూమిలో మట్టి నమునాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధన సంస్థ హైదరాబాద్ రాజేంద్రనగర్‌కు చెందిన శాస్త్రవేత్తలు అరుణ్‌కుమార్, షేక్‌ఎన్‌మీరా జయకుమార్, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌రెడ్డి లాబ్స్‌లో ఉద్యోగావకాశాలు

పెద్దపల్లి టౌన్, జనవరి 2: జిల్లా గ్రామీణ అభివృద్ధి టి సెర్ప్ ఈజీయంయం ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డిస్ లాబ్స్‌లో పని చేయుటకు ఆసక్తిగల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్‌లో 150 మంది సిబ్బంది అవసరం ఉందని, ఈ నెల 5న ఈజీయంయం ట్రైనింగ్ సెంటర్, ప్రగతినగర్ పెద్దపల్లిలో ఎంపిక ప్రకియ ఉంటుందని తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రి 2017లో పాసై, 60 శాతం మార్కులు కలిగిఉండి, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయస్సు గల యువకులు సంబంధిత సర్టిఫికేట్లతో ఈజీయంయం ట్రైనింగ్ సెంటర్‌లో హాజరు కావాలని కోరారు.

ధనుర్మాస పూజలు

పెద్దపల్లి రూరల్, జనవరి 2: మండలంలోని అందుగులపల్లి అనుబంధ గ్రామం దేవునిపల్లిలోని శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పూజారులు, వేదపండితులు హోమం నిర్వహించారు. ఈ హోమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓపీ సేవల నిలిపివేత

పెద్దపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లిలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు ఓపీ సేవలు నిలిపి వేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే జాతీయ వైద్య కమిషన్ బిల్లుపై ఐఎంఏ అభ్యంతరాలను పరిశీలించాలని పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా గళం విప్పి ఫెడ రల్ రాజ్యాంగ స్ఫూర్తి నిలబెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దీనిపై వారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల ఆందోళన



ధర్నాలో పాల్గొన్న మధ్యాహ్న భోజన వర్కర్లు

పెద్దపల్లిటౌన్, జనవరి 2: ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ధర్నా చేశారు. అనంతరం కలెక్టరెట్ ఎదుట నిరసన ప్రదర్శన చేట్టారు. అనేక సార్లు సమస్యలను అధికారుల దృష్టి తీసుకెళ్లినా ఫలితం లేదని మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండారి వసంత, పూసాల రమేష్ వాపోయారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టరెట్ ఏవో నాగర్జునకు వినతిపత్రం అందజేశారు, కనీస వేతనం నెలకు రూ.9 వేలు చెల్లించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అంగడాల వెంకటేష్, కట్కూరి స్వరూప, కల్వల పద్మ, కత్తెరమల్ల రాజలింగు, కొలిపాక స్వప్న, స్వరూప, తిరుపతి, మల్లేశరి తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్ పరిధిలో ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్

మంచిర్యాల క్రైం, జనవరి 2: కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాలలో రాష్ట్ర ప్రభుత్వం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను మంజూరు చేసింది. గతంలో హత్యలు, ఆత్మహత్యలు, మర్డర్, అత్యాచారం, రోడ్డు ప్రమాదాల కేసుల దర్యాపు కోసం పోస్టుమార్టం అనంతరం వాటి నమూనాలను ల్యాబ్ రిపోర్టు కోసం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌కు పంపించాల్సి వచ్చేది. రిపోర్టులు రావడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం మంచిర్యాలలో సెరాలజి, ట్యాక్సాలజీకి సంబంధించిన ఫోరెన్సిక్ ల్యాబ్‌ను 7 నెలల్లో ఏర్పాటు చేయాలని, ఈ ల్యాబ్‌లను ప్రస్తుతం ఉన్న భవనాల్లో ఏర్పాటు చేయాలని బడ్జెట్ సైతం కేటాయించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ల్యాబ్ ఏర్పాటు వల్ల కేసులకు సంబంధించిన పోస్టుమార్టం రిపోర్టు కేవలం వారం నుంచి పది రోజుల వ్యవదిలోనే రావడం వల్ల బాధితులకు న్యాయం జరుగుతుంది. ముద్దాయిలకు త్వరితగతిన శిక్షలు పడే అవకాశం ఉంటుంది.

‘దళితులపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి’

జూలపల్లి, జనవరి 2: మహారాష్ట్రలోని బీమ్‌కోరేగావ్‌లో దళితులపై అకారణంగా దాడులకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కార్యకర్తలను గుర్తించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ మంగళవారం మండల దళిత సంఘాల నాయకులు తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందించారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపెల్లి కాంతయ్య, మానుమండ్ల శ్రీనివాస్, మల్లారపు చిన్నమల్లేష్, మల్లారపు హన్మంతు, వడ్లూరి చంద్రమౌళి, నెరువట్ల దుర్గస్వామి, అరికిల్ల శంకర్, అమరగాని సాయి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

కళ్యాణ్‌నగర్, జనవరి 2: మరణించినా ఆమె మరోఇద్దరికి చూపును ప్రసాదించింది. గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన అనవేణి వరలక్ష్మి(55) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులు సదాశయ ఫౌం డేషన్‌కు సమాచారం అందించడంతో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, వాసన్‌ఐ బ్యాంక్ ఇన్‌చార్జి కిరణ్‌కుమార్ వరలక్ష్మి కళ్లు సేకరించారు. వరలక్ష్మి నేత్రదానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిందని పలువురు కొనియాడారు.



వరలక్ష్మి(ఫైల్)

బిట్స్

నియామకం



గాదె నరేష్

కళ్యాణ్‌నగర్, జనవరి 2: శ్రీధర్‌బాబు యువసేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన గాదె నరేష్‌ను నియమించినట్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పూసాల సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో యువకులను ప్రోత్సహించడంతో పాటు శ్రీధర్‌బాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళతానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి శ్రీధర్ బాబు, ముత్తారం జెడ్పీటీసీ చొప్పరి సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సావిత్రిబాయ్ జయంతి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 2: నేడు బుధవారం సావిత్రిబాయ్‌పూలె జయంతిని కాలనీలో నిర్వహిస్తున్నట్టు టీఆర్‌ఎస్‌వీ, టీఆర్‌ఎస్ యూత్ నాయకులు వలియొ ద్దీన్, పులిరాకేష్, గోపాల్‌రావు, కుమార్‌నాయక్, సారయ్యనాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటకు తెలంగాణ చౌరస్తాలో జరపనున్న కార్యక్రమానికి టీఆర్‌ఎస్ శ్రేణులు, తెలంగాణవాదులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా ఏబీ బర్దన్ వర్ధంతి



పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

లక్ష్మీనగర్, జనవరి 2: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత ఏబీ బర్దన్ 2వ వర్ధంతి మంగళవారం గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు వైగట్టయ్య హాజరై బర్దన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ బర్దన్ అనేక కార్మిక సంఘాలను ఏర్పాటు చేశాడని, దేశ వ్యాప్తంగా ఎన్నో కార్మికోద్యమాలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గోషిక మోహన్, నాయ కులు టీ మల్లయ్య, మామిడి ఆగయ్య, కనకయ్య, కనకరాజ్, సూర్య, టీ రమేష్‌కుమార్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం

కోల్‌సిటీ, జనవరి 2: రామగుండం కార్పొరేషన్‌లో 5 నుంచి 7వ తేదీ వరకు తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్టు కమిషనర్ బీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ పనుల కారణంగా మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేయబడునని, ప్రజలందరూ సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

మళ్లీ అంటుకున్న బొగ్గు పొయ్యిలు..

- గాలిలో విష వాయువులు
- అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

లక్ష్మీనగర్, జనవరి 2 : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం కాలుష్యం కోరల్లో చిక్కుకుంటుంది. బొగ్గు పొగతో కమ్ముకుంటున్నది. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్, జాగింగ్ చేసే, క్రీడల్లో సాధన చేసే సింగరేణి స్టేడియం మొత్తం పొగతో నిండిపోతోంది. ఉదయం చుట్టుపక్కల నివాసముండే వారు బొగ్గు పొయ్యిలు వాడుతుండటంతో క్రీడా మైదానం మొత్తం వ్యాపిస్తోంది. ఆరోగ్యం కోసం మైదానంకు వస్తే అనారోగ్యానికి గురవుతున్నామని పలువురు వాపోతున్నారు. గతంలో సింగరేణి యాజమాన్యం బొగ్గు పొయ్యిలను బంద్ పెట్టించేందుకు సంస్థనే గ్యాస్ సిలిండర్ల కనెక్షన్లు ఇప్పించింది. అప్పటి నుంచి బొగ్గుపొయ్యిల వాడకం తగ్గుముఖం పట్టింది. కానీ సింగరేణి సీఎస్‌పీలు, బొగ్గు తరలించే రైల్వేట్రాక్ ఉన్న ఏరియాల్లో ఇంకా బొగ్గు పొయ్యిల వాడకం జరుగుతూనే ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో బొగ్గుపొయ్యిలు వెలిగించడంతో దట్టమైన పొగతో కార్బన్‌మోనాక్సైడ్, మిథేన్, విషవాయువులు గాలిలో కలుస్తున్నాయి. చలికాలం కావడంతో సిలిండర్ కనెక్షన్లు ఉన్న వారు సైతం వేడినీళ్ల కోసం, ఇతర అవసరాల కోసం బొగ్గు పొయ్యిలను వినియోగిస్తున్నట్టు తెలుస్తున్నది. సింగరేణి యాజమాన్యం, అధికారులు స్పందించి బొగ్గుపొయ్యిలు వాడుతున్న వారికి అవగాహన కల్పించి పొయ్యిలు వేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



వెలువడుతున్న దట్టమైన పొగ



స్టేడియం చుట్టూ కమ్ముకున్న పొగ

స్టేడియం మొత్తం పొగనే...

- సాయి శివ



ఉదయం 6గంటల నుంచి స్టేడియం మొత్తం పొగ వ్యాపిస్తుంది. దీంతో చాలా మంది వాకర్స్ స్టేడియం నుంచి వెళ్లిపోతున్నారు. చుట్టు పక్కల బొగ్గు పొయ్యిలు చాలా మంది వెలిగిస్తున్నారు. దీంతో విషవాయువులు స్టేడియంలో చేరుతున్నాయి.

వ్యాధుల భారిన పడుతున్నారు..

-తాజ్



స్టేడియం చుట్టు పక్కల బొగ్గుపొయ్యిలు వెలిగిస్తుండడంతో స్టేడియంలోకి విషవాయువులు వస్తున్నాయి. ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు పొగతో నిండిపోతుంది. వారికి చెప్పే వారు లేకుండా పోయారు. దీంతో ఉదయం, సాయంత్రం స్టేడియంకు వచ్చేవారు అనారోగ్యం భారిన పడుతున్నారు.

బొగ్గు పొయ్యిలపై చర్యలు తీసుకోవాలి

-కర్రావుల ఓదెలు



గతంలో సింగరేణి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించినప్పుడు బొగ్గుపొయ్యిలు మానేసిన వారు ఇప్పుడు మళ్లీ వాడుతున్నారు. దీంతో గోదావరిఖనిలో దట్టమైన పొగ కమ్ముకుంటుంది. చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు పొయ్యిలపై చర్యలు చేపట్టాలి. స్టేడియం చుట్టు పక్కల, కార్మికవాడల్లో బొగ్గు పొయ్యిలు వాడకుండా చూడాలి.

దివ్యాంగులు పథకాలను సద్వినియోగంచేసుకోవాలి

- శిబిరం ప్రారంభోత్సవంలో మూల విజయారెడ్డి

కోల్‌సిటీటౌన్, జనవరి 2 : దివ్యాగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిమహిళా సంక్షేమ శాఖ పెద్దపల్లి, జగిత్యాల రీజినల్ ఆర్గనైజర్ మూల విజయారెడ్డి కోరారు.

ఇతర సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలను ప్రతి ఒక్క దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి ఎన్‌టీపీసీ ఎలిమేకోవా ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల కోసం పరికరాల ఎంపిక, దరఖాస్తుల శిబిరం ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరాన్ని మూల విజయారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎన్‌టీపీసీ ఎలిమికో చేస్తున్న ఈకార్యక్రమం అభినందనీయమన్నారు. ప్రభు త్వం అందించే పెన్షన్లు సద్వినియోగం చేసుకోలన్నారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం సీడీపో స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ముప్పిడిసత్యప్రసాద్, సూపర్‌వైజర్ లక్ష్మి, ఇందిర, శశికళ, వికలాంగులు పాల్గొన్నారు.



మట్లాడుతున్న మూల విజయారెడ్డి



దరఖాస్తులు చేసుకుంటున్న దివ్యాంగులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోల్‌సిటీటౌన్, జనవరి 1: రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా ఇస్తున్నట్టు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ తెలంగాణ జాగృతి యువజన విభాగం ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ జనగామ గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి యువత రాష్ట్ర సం యుక్త కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి, రైతుబిడ్డగా, వారికి అండగా ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ఎకరాకు రూ.4వేలు, సబ్సిడీ విత్తనాలు, ఇప్పుడు నిరంతరం విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కేసీఆర్ రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేయడం హర్షనీయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బొగ్గుల సాయికృష్ణ, కార్పొరేషన్ కన్వీనర్ వేణు, వెయ్యిగండ్ల శ్రీను, సకినాల ప్రతాప్, సతీష్, సంపత్, శ్రీకాంత్, శ్రీవాస్తవ్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు జువ్వాడి రామారావు, చక్రపాణి, నీలం చంద్రయ్య, కేశవ్, గనవేన సంపత్, రమేష్, వెంకటేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా సంతుకబీర్ 500వ వర్ధంతి

కళ్యాణ్‌నగర్, జనవరి 2: సామాజిక పరివర్తన, అన్ని కులాల్లో సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించి చైతన్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సంతుకబీర్ అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంకూరి మధు అన్నారు. మంగళవారం అంబేద్కర్ భవనంలో జరిగిన సంతుకబీర్ 500వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ గురువు సంతుకబీర్ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, సంతుకబీర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

శనిగరపు రామస్వా మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మైస రాజేష్, నాగేశ్వరరావు, వడ్డేపల్లి శంకర్, మహేందర్, శశిభూషణ్, సతీష్, రాజేష్, కల్వల శంకర్, గట్టయ్య, లచ్చులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాల వేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

సినిమా గైడ్

ఊర్వశి	: జవాన్
శ్రీనివాస	: ఒక్కక్షణం
న్యూఅశోక	: ఎంసీఏ

జీఎంను కలిసిన సీఐటీయు నేతలు

రామగిరి, జనవరి 2 : ఆర్జీ-3 జీఎం రాజేందర్‌రెడ్డిని మంగళవారం సీఐటీయు బ్రాంచి సెక్రెటరీ కొంరయ్య ఆధ్వర్యంలో నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లోని అన్ని విభాగాల హెచ్‌వోడి హెడ్‌లకు, ఎస్ఐ శంకర్‌యాదవ్, తహసీల్దార్ సిబ్బందికి గ్రీటింగ్స్ అందజేశారు. వారి వెంట నాయకులు పాషా, రాజయ్య, బాలరాజు, రాయమల్లు ఉన్నారు.



జీఎంను కలిసిన సీఐటీయు నేతలు

నాయకుడిలా కాదు సేవకుడిలా పనిచేస్తా

» సమస్యల పరిష్కారానికే మన ఊరు-మన ఎమ్మెల్యే » కమాన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పుట్టమధుకర్

కమాన్‌పూర్, జనవరి 2 : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకుడిలా పని చేస్తానని మంథని ఎమ్మెల్యే పుట్టమధుకర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజాపూర్, గుండారం, గొల్లపల్లి, పేరపల్లి, రొంపికుంట, నాగారం, పెంచికల్‌పేట గ్రామాలలో మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పల్లెపల్లెకు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సీఎస్ఆర్ నిధుల కింద గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లేసిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమంతో నేరుగా ప్రజలను కలుసుకొని నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని పక్కా ప్రణాళిక ద్వారా పార్టీలకతీతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మూడున్నరేండ్లలో ఎంతో అభివృద్ధి

60 ఏండ్లలో జరగని అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడున్నరేండ్లలోనే చేసి చూపించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని తెలిపారు. మూడున్నరేండ్లలో సంక్షేమ పథకాల తోపాటు అభివృద్ధి విషయంలో రాజీలేకుండా నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం, మేడిగడ్డ, ప్రాజెక్ట్‌తోపాటు కన్నెపల్లి, అన్నారం, సుందిల్ల, బ్యారేజీలు నిర్మిస్తుందన్నారు. మానేరుపై ఒకే మండలంలో రెండు వంతెనలను సాధించి ముత్తారం, మల్హర్, మంథని మండలాలతో పాటు పెద్దపలి-భూపాల్‌పల్లి జిల్లాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

పుట్టలింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్‌ద్వారా ఉచిత అంబలి కేంద్రాలు, తాగునీటి సరఫరా, అంబులెన్స్, పేద విద్యార్థులకు చేయూత, వికలాంగులకు కృత్రిమ అవయవాలతో పాటు ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుందన్నారు. ఏడాదిన్నరలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తు ప్రభుత్వం నుండి నిదులు మంజూరు చేయించి మంథనినియోజక వర్గాన్ని మరింత అభ్భివృద్ది పథంలోకి తీసుకు వెలుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

కారక్రమంలో జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, కమాన్‌పూర్ రామగిరి మండలాల టీఆర్ఎస్ పార్టీ మండల శాఖా అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషనన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, వైస్ ఎంపీపీ కొట్టెభూమయ్య, సర్పంచ్‌లు ఆకుల గట్టయ్య, పులిపాక శారదా, లక్ష్మి, సాగి శ్రీధర్‌రావ్, ఎంపీటీసీలు అనురాద, నాయకులు ఇనగంటి రామారావ్, భాస్కర్ రావ్, దాసరి రాయలింగు, పీట్లగోపాల్, బొల్లంపల్లి శంకర్ గౌడ్, శంకర్, లక్ష్మినర్సయ్య, పాల్గొన్నారు.

సంక్షిప్తం...

భూప్రక్షాళన స్పెషల్ అధికారికి రైతుల వినతి

రామగిరి, జనవరి 2 : భూప్రక్షాళనలో భాగంగా బుధవారం పేట్ గ్రామానికి చెందిన రైతులకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని స్పెషల్ అధికారి ఆంజనేయులుకు మంగళవారం సర్పంచ్ శంకేషి రవీందర్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారంపేట్ గ్రామంలోని 708 ఎకరాల భూమికి సంబంధించిన రైతులు తమ పట్టా పాస్‌బుక్‌ల ఆధారంగా నమోదు చేయాలని వినతిలో పేర్కొన్నారు. సింగరేణి స్వాధీనం చేసుకున్నట్లు రికార్డుల్లో నమోదు కావడంతో ప్రభుత్వం ప్రకటించిన రూ.4 వేలకు రైతులు అనార్హలుగా మిగిలిపోతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

తహసీల్దార్‌కు పరామర్శ

రామగిరి, జనవరి 2 : రామగిరి మండల తహసీల్దార్ ఉమాశంకర్ తల్లి సులోచన ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా పలువురు పరామర్శించారు. మంగళవారం సుల్తాన్‌బాద్‌లోని స్వగృహంలో మాజీ జెడ్పీటీసీ గంటవెంకరమణరెడ్డి, ఎంపీటీసీ మోల్మ్మామూరి శ్రీనివాస్‌లు సానూభూతి తెలిపారు

6న వేములవాడలో బీజేపీ దళిత మోర్చా సమావేశం

మంథని, జనవరి 2 : బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 6 వేములవాడలో నిర్వహించనున్నట్లు జిల్లా దళిత మోర్చ ప్రధాన కార్యదర్శి లింగం శంకర్ మంగళవారం తెలిపారు. దళిత మోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి రాముతోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే. లక్ష్మణ్, దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ పలువురు నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఫొటోగ్రాఫర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

మంథని, జనవరి 2: జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం మంగళవారం జరిగింది. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ తెలిపారు. సభ్యులందరికి ఐడీ కార్డులు పంపిణీ చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు తూర్పాటి సత్యనారాయణ, నేతలు సుధీర్‌బాబు, వీరస్వామి, కిరణ్‌కుమార్, వంశీకృష్ణ, బర్ల కుమార్, ఎన్నం దేవేందర్‌లు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే

సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్ ప్రగతి భవన్ లో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డిలు కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షల తోపాటు 24 గంటల కరెంట్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని వినతి

కమాన్‌పూర్, జనవరి 2 : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో పింఛన్లు ఇచ్చేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం బ్యాంకు మేనేజర్‌కు బీజేపీ నాయకులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జంగపెల్లి అజయ్, మల్లారపు అరున్‌కుమార్‌లు వినతి పత్రం అందజేశారు. బ్యాంకులో డబ్బులు ఇచ్చే కౌంటర్ ఒక్కటే ఉండడంతో వృద్ధులు, వికలాంగులు పింఛన్ల కోసం గంటల తరబడి క్యూలో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

మంథని, జనవరి 2: పాతపెట్రోల్ పంపు చౌరస్తా, అంబేద్కర్ చౌక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు బండ కిషోర్‌రెడ్డి, మాచీడి రాముగౌడ్, బయ్య శ్రీకాంత్, గాండ్ల నాగరాజు, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌లు మంగళవారం కోరారు. స్పీడ్ బ్రే కర్లు లేని కారణంగా ఇసుక లారీలు, ప్రాజెక్టులకు సామగ్రి తీసుకెళుతున్న భారీ టిప్పర్లు వేగంగా వస్తుండటంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ

కమాన్‌పూర్, జనవరి 2 : మండలంలోని పేరపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఆకుల రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరగగా మంగళవారం ఎమ్మెల్యే పుట్టమధూకర్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, వైస్‌ఎంపీపీ కొట్టె భూమయ్య, సర్పంచ్‌లు ఆకుల గట్టయ్య, తదితరులున్నారు.



రమేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా సంతుకబీర్ వర్ధంతి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

కళ్యాణ్‌నగర్, జనవరి 2: సామాజిక పరివర్తన, అన్ని కులాల్లో సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించి చైతన్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సంతుకబీర్ అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంకూరి మధు అన్నారు. మంగళవారం అంబేద్కర్ భవనంలో జరిగిన సంతుకబీర్ 500వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సా మాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ గురువు సంతుకబీర్ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతి కి ఎనలేని కృషి చేశారని, సంతుకబీర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. శనిగరపు రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మైస రాజేష్, నాగేశ్వరరావు, వడ్డేపల్లి శంకర్, మహేందర్, శశిభూషణ్, సతీష్, పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



వార్షిక పరీక్షలకు కౌంట్‌డౌన్ ప్రారంభం

సయ్యద్ సలీం, ప్రిన్సిపాల్, బాలిక జూనియర్ కళాశాల

వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారు..?

ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి అదనంగా ప్రత్యేక తరగతుల నిర్వహణ, వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, థియరీతోపాటు ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం.

కళాశాలలో ఎంత మంది విద్యార్థులున్నారు..?

235 మంది విద్యార్థినీలున్నారు. నాలుగు జనరల్ గ్రూప్ తెలుగుమీడియం, ఎంపీసీ, బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్నారు.

మౌలిక సదుపాయాల కల్పన ఎలా ఉంది..?

అదనపు గదుల ప్రారంభంతో కొరత తీరింది. కళాశాలకు ఒక వైపు కాంపౌండ్ వాల్ నిర్మాణం అవసరం ఉంది. నైట్ వాచ్‌మన్‌ను నియమించాలి. డయాస్‌ను నిర్మించాలి. గ్రౌండ్‌ను చక్కదిద్దాలి.

- మంథని

కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

కోల్‌సిటీ, జనవరి 2: గోదావరిఖని జూనియర్ జడ్జి కోర్టు ఆవరణలో మంగళవారం నూతన సంవత్సవ వేడకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం అరుణ, రెండవ అదనపు న్యాయమూర్తి పర్వతపు రవి హాజరై న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మేడ చక్రపాణి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి అరుణ

ప్రమాదకరంగా ఫ్లైఓవర్ మూలమలుపులు

- రైల్వేశాఖ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించాలి

అంతర్గాం, జనవరి 2: రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రయాణికుల రైల్వేగేట్ ఇబ్బందులను తొలగించేందుకు చేపట్టిన రైల్వేప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రాణ సంకటంగా మారనుంది. 2014 అక్టోబర్ 27న రూ.23 కోట్ల నిధులతో రైల్వే ఫ్లై ఓవర్ అప్రోచ్ రోడ్ల నిర్మాణం కోసం మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్ ఆరు నెలలలో ఫ్లై ఓవర్, అప్రోచ్‌రోడ్డు నిర్మాణం పూర్తి కావాలని మణికంఠ కన్‌స్ట్రక్షన్‌కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. 23మాసాలు అవుతున్నా ఇంకా కొలిక్కిరాలేదు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మొదటి దశలోనే రైల్వేలైన్ ట్రాక్‌పై ఐరన్ గడ్డర్లతో ఏర్పాటు చేసిన వంతె న రైల్వే ఇంజనీర్ల, కాంట్రాక్టర్ లోపల మూలంగా కుప్పకూలింది. రెండవ దశలో మరో కాంట్రాక్టర్ పూర్తి చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి కిరువైపులా వంతెన, అప్రోచ్ రోడ్డు పనులను మణికంఠ కన్‌స్రక్షన్ కాంట్రాక్టర్ నిర్వహిస్తున్నప్పటికీ అడుగడుగునా నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా రైల్వే ట్రాక్ నుంచి ఎన్‌టీ కాలనీ అప్రోచ్‌రోడ్డు మూలమలుపులు తిరగడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారడమే కాకుండా అనేక ప్రమాదాలు తప్పవనే అనుమానాలను ఇంజనీర్లే వ్యక్తం చేశారు. మంచిర్యాల, పెద్దపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిల మాదిరిగా కాకుండా రామగుండం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఘాట్ రోడ్డును మరిపించే రీతిలో ప్రమాదకర మూలమలుపులతో నిర్మించమేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రైల్వే ట్రాక్ ఎస్‌టీ కాలనీ బ్రిడ్జి మూలమలుపులో వాహనాలు స్పీడ్‌గా వెళ్లినా, బ్రేక్‌లు ఫెయిల్ అయితే సరాసరి బ్రిడ్జి చివరి అంచు గోడలకు ఢీకొనడం ఖయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా పరిగణించనున్న ఈ తప్పిదంపై ఆర్‌అండ్‌బీ, రైల్వేశాఖ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే వాదనలు వ్యక్తమవుతున్నాయి.



రామగుండం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి





వంతెనపై మూల మలుపులు

అధికారులు

బీ.శ్రీనివాస్‌కమిషనర్	98499 05878
ఏ సుక్కయ్య ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్	83330 04875
ఎం వెంకటేశ్వర్లు డిప్యూటీ కమిషనర్	94910 54591
సీహెచ్ మల్లికార్జునుడు ఎస్‌ఈ	78934 10055

ఇంటర్వ్యూ



పశువుల వ్యాధి నివారణకు వైద్య శిబిరాలు

-రాంబాబు, పశువైద్య అధికారి, అంతర్గాం

ప్ర: పశువుల వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ: ప్రధానంగా గాలికుంటు వ్యాధి పశువులను వెంటాడుతోంది. పశువులకు సోకిన గాలికుంటు వ్యాధి నివారణకు అంతర్గాం మండలంలోని అన్ని గ్రామాల్లో 2017 డిసెంబర్ 30 నుంచి ప్రారంభించి ఈ నెల 13వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తూ గాలికుంటు వ్యాధి నివారణ వైద్యం అందిస్తున్నాం.

ప్ర: గొర్రెలకు సోకుతున్న వ్యాధులు ఏమిటి? బలహీనంగా ఎందుకు తయారవుతున్నాయి?

జ: గొర్రెలకు చలికాలం నీళ్ల వ్యాధి సోకుతుంది. గదవ కింద నీరు చేరి గొర్రెలు బలహీనమవుతాయి.

ప్ర: వ్యాధి నివారణకు సూచనలేమిటి?

జ: చలి కాలంలో గొర్రెలను ఉదయం 11గంటల తరువాతనే మేతకు తీసుకెళ్లాలి. చెరువుల్లోని నీటిని తాగనివ్వరాదు. పశువులకు ఎలాంటి వ్యాధి సోకినా తమకు సమాచారం ఇస్తే వెంటనే స్పందిస్తాం.

- అంతర్గాం

పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి..

కళ్యాణ్‌నగర్, జనవరి 2: పేదలకు రామగుండం కార్పొరేషన్ పక్కా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గంగానగర్‌లో కొమురంభీంనగర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు ఇంటి అద్దెలు చెల్లించలేక గుడిసెలు వేసుకుని జీవనం గడుపుతున్నారని, వారికి కనీస సౌకర్యాలు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సౌకర్యం వెంటనే కార్పొరేషన్ కల్పించాలని కోరారు. ప్రభుత్వం పేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఆ ఊసే లేదని, ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసినా ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకురాళ్లు మహేశ్వరి, లావణ్య, శంకరమ్మ పాల్గొన్నారు.



కొమురంభీమ్ నగర్‌ను ప్రారంభిస్తున్న యాకయ్య

కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు లేఖ రాయడంపై సీరియస్

- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు 'బడికెల'కు షోకాజ్ నోటీసు

గోదావరిఖని, జనవరి 2: ఐఎన్‌టీయూసీ నియమావళికి విరుద్ధంగా యూనియన్ మోనోగ్రామ్‌తో ముద్రించిన లెటర్ హెడ్‌పై కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బడికెల రాజలింగం లేఖలు రాయడాన్ని ఐఎన్‌టీయూసీ నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి అందిన ఫిర్యాదు మేరకు ఆయన ఆదేశాలతో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగంకు ఐఎన్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఏ నరసింహారావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రాష్ట్ర నీటి పారుదలశాఖ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కంపెనీలకు, ఏజెన్సీలకు ఐఎన్‌టీయూసీ మోనోగ్రామ్‌తో కూడిన లెటర్ ప్యాడ్ ముద్రించుకుని లేఖలు రాశారని, అందులో ఎలాంటి ఆధారాలు లేని క్యాటగిరి వైజ్ వేతనాల ప్రపోజల్స్‌ను రాసి వాటిని అమలు చేయకుంటే మీ కార్యాలయాల ఎదుట ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ధర్నాలలు చేశారు.

ఈ విషయం ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి దృష్టికి వచ్చిందని ఆ నోటీసులో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణ సంస్థలకు ఐఎన్‌టీయూసీ మోనోగ్రామ్‌తో కూడిన లెటర్ ప్యాడ్‌పై ఐఎన్‌టీయూసీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ అని, వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ, మాజీ చైర్మన్, ము న్సిపల్ కౌన్సిల్ రామగుండం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌టీపీసీ మజ్దూర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ), వర్కింగ్ ప్రెసిడెంట్ రామగుండం రీజియన్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ), సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సింగరేణి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) ముద్రించుకుని ఎటువంటి ఐఎన్‌టీయూసీ కార్యాలయం లేదా అనుబంధ సంఘం కార్యాలయం అడ్రస్ లేకుండా మీరు ఏ హోదాలో ఆ లేఖ రాశో తెలియజేయకుండా వ్యక్తిగత సంతకం పెట్టి ఐఎన్‌టీయూసీ నియమ నిబంధనలకు, ట్రేడ్ యూనియన్ యాక్టుకు వ్యతిరేకంగా లేఖలురాయడాన్ని ఐఎన్‌టీయూసీ పేరు ప్రఖ్యాతలకు సమర్థవంతమైన నాయకత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఉందని నాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. లేఖ అందిన పది రోజుల్లో సవివరమైన సంజాయిషీ అధ్యక్షులు సంజీవరెడ్డి తదుపరి చర్యల నిమిత్తం సమర్పించాలని నరసింహారావు షోకాజ్ నోటీసులో ఆదేశించారు.

మహిళల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

అంతర్గాం, జనవరి 2 : తెలంగాణ సాంప్రదాయంకు కంటిపాపలా నిలిచే మహిళల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పెద్దపీర వేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దంపేట శంకర్ అన్నారు. మంగళవారం కుందనపల్లి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసిన అనంతరం బహుమతుల ప్రధాన సభలో మాట్లాడారు. అన్నీ రంగాల్లో సగభాగమైన మహిళలు స్వేచ్ఛ, అణిచివేతను అరికట్టేందుకు అందబాటులో ఉన్న చట్టాలను తెలుసుకొని తలెత్తుక తిరగాలని శంకర్ కోరారు. సర్పంచ్ మేకల సరస్వతీమైసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ సభలో సింగం సత్తెయ్యగౌడ్, మేకల నర్సయ్య, యాదవరాజు, దుర్గం నర్సయ్య, రామస్వామి, శంకర్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న శంకర్

వార్తలు

రిలే నిరాహార దీక్ష

అంతర్గాం, జనవరి 2: రాయదండి గ్రామ పంచాయతీ పరిధి చిలుకల రామేశ్వర భక్తాంజనేయ ఆయలం భూమలు కబ్జా దారులపై ప్రభుత్వ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలయముందు గ్రామస్థులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. భూమి శుద్ధి ప్రక్షాళన సదస్సులో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ రిలే దీక్షల ధర్మజి రాజయ్య, రాయలింగు, రాజయ్య, హన్మంతు, రాయమల్లమ్మ, లస్మమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, లక్ష్మి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ శుభాకాంక్షలు



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్, ట్రేడ్స్ ప్రతినిధులు

కోల్‌సిటీ, జనవరి 2: గోదావరిఖనిలో కొత్తగా ఏర్పాటు అయిన చాంబర్ ఆఫ్ కామర్స్, ట్రేడ్స్ ప్రతినిధులు మంగళవారం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, రామగుండం పోలీస్‌కమిషర్ విక్రమ్‌జీత్ దుగ్గల్, ఏసీపీ అపూర్వరావు, ఏసీపీ(ట్రాఫిక్) వెంకటరమణ, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ జీ కృష్ణలను కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్, ట్రేడ్స్ అధ్యక్ష, కార్యదర్శులు జీ రవీంద్రచారి, బీ రామస్వామి, రాజేష్‌కుమార్‌శర్మ, జీ రాజు, డీ తిరుపతిగౌడ్, పవన్‌లాహోఠి, అనీల్‌రెడ్డి, ఆనంద్, తులసిరామ్, మూల్‌చంద్, శంకర్, హరీష్‌కుమార్ పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ



అభిషేకం చేస్తున్న మేయర్

కోల్‌సిటీ, జనవరి 2:రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ నివాసంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించి పడిపూజ చేశారు. ఈ సంద ర్భంగా అయ్యప్ప భక్తులు భజన చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీనివాస్, వన్‌టౌన్ సీఐలు జీ కృష్ణ, మహేందర్, ట్రాఫిక్ సీఐ రమేష్‌బాబు, స్త్రీశిశు సంక్షేమశాఖ ఆర్గనైజర్ విజయారెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి

శీతాకాల శిబిరంలో పాల్గొన్న విద్యార్థినులు

పెద్దపల్లి రూరల్, జనవరి 2: మండలంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దబొంకూర్‌లో రోడ్ల వెంట పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఏడీ నరహరి, సర్పంచ్ సర్వోత్తంరెడ్డి, గ్రామసామాజిక కార్యకర్తలు శోభ, సౌజన్య, అధ్యాపకులు సంతోష్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.


పిచ్చిచెట్లను తొలగిస్తున్న విద్యార్థినులు

హైదరాబాద్, హన్మకొండ బస్సులను పునరుద్ధరించాలి

● బస్సులు రాక ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: హైదరాబాద్, హన్మకొండ నుంచి కాల్వశ్రీరాంపూర్‌కు వచ్చే ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. 1992లో స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో హైదరాబాద్, హన్మకొండ డిపోల నుంచి రెండు ఆర్టీసీ బస్సులు కేటాయించారు. ఆ బస్సులు కొంత కాలం నడిచి ఆ తరువాత నిలిచి పోవడతో మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ఎందరో విద్యార్థులు పై చదువుల కోసం హన్మకొండ, హైదరాబాద్‌కు వెళ్లి చదువుకుంటున్నారు. అదేవిధంగా మండల ప్రజలు వారి అవసరాల నిమిత్తం ప్రతిరోజు హైదరాబాద్, వరంగల్‌కు పోయివస్తుంటారు. వారంతా బస్సులు లేనికారణంగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాల్వశ్రీరాంపూర్ ప్రజలు రైలులో వెళ్లాలన్నా కొలనూర్, ఓదెల, పొత్కపల్లికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి రైళ్ల ద్వారా ఓదెల, కొలనూర్‌లో రైలు దిగిన తరువాత సమయానికి బస్సులు లేక ప్రైవేటు వాహనాల్లో అధికంగా డబ్బులు చెల్లించి గమ్యస్థానం చేరాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. బస్సులు నడిస్తే విద్యార్థులు, వ్యాపారులకు సౌకర్యంతో పాటు ఆర్టీసీకి కూడా ఆదాయం సమకూరుతుందంటున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బస్సులు యథావిధిగా నడిపించాలి
కోలేటి అశోక్, కాల్వశ్రీరాంపూర్



హన్మకొండ, హైదరాబాద్‌లకు ప్రభుత్వం యథావిధిగా బస్సులను నడపాలి. గతంలో బస్సులు నడపడం వల్ల ప్రయాణం సులువుగా ఉండేది. బస్సులు రాకపోవడంతో హైదరాబాద్‌కు వెళ్లి రావడానికి అవస్థలు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్సులను పునరుద్ధరించాలి.

బస్సులు లేక అవస్థలు పడుతున్నాం..
మేడి అశోక్, గంగారం



హైదరాబాద్, హన్మకొండలకు వెళ్లాలంటే బస్సులు లేక అవస్థలు పడుతున్నాం. రైళ్లలో వెళ్లాలంటే కొలనూర్ వెళ్లాల్సి ఉంటుంది. రైల్వే స్టేషన్ వరకు వెళ్లడానికి బస్సుల కోసం ఇబ్బందులు పడాలి. ప్రభుత్వం స్పందించి హైదరాబాద్, హన్మకొండలకు బస్సులు నడిపించడానికి చర్యలు తీసుకోవాలి.

ఇంటర్వ్యూ



విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

తిరుపతి, ఏఈ, విద్యుత్‌శాఖ

మండలంలో విద్యుత్ బకాయిలు ఉన్నాయా?
మండలంలోని గ్రామాల్లో సుమారు రూ.40 లక్షల వరకు విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. వినియోగదారులు సకాలంలో బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ నిలిపివేస్తాం.

ఆటో స్టార్టర్లపై ప్రత్యేక దృష్టి సారించారా?
ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ ఇస్తోందని, ఆటోస్టార్టర్లను తొలగించుకోవాలని రైతులకు చెప్పాం. తొలగించకుంటే సిబ్బంది ద్వారా తొలగిస్తాం.

మండలంలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి?
1,600 ట్రాన్స్‌ఫార్మర్లు, ఆరు సబ్ స్టేషన్ల క్రింద ఉన్నాయి. 5,500మోటారు కనెక్షన్లు ఉన్నాయి.

గ్రామాల్లో సమస్యలకు ఎవరు స్పందిస్తారు?
గ్రామాల్లో విద్యుత్ పరంగా ఏ విధమైన సమస్యలు వచ్చినా ఆయా గ్రామాలలోని లైన్‌మన్‌ను సంప్రదించాలి.

- కాల్వశ్రీరాంపూర్

విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలి

ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు

జూలపల్లి, జనవరి 2: విద్యార్థులు చదువుల్లో రాణించి లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నేనున్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఠాకూర్ రఘువీర్‌సింగ్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావును ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు మాట్లాడుతూ పట్టుదలతో చదివితే విద్యార్థులు అనుకున్న స్థానాలకు ఎదుగుతారని, తాను సైతం మొదట్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడ్మిషన్ కోసం ప్రయత్నించానని గుర్తు చేసుకున్నారు. సేవాభావంతో రఘువీర్‌సింగ్ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి గుర్తింపు లభిస్తుందన్నారు. సీఈసీ కోర్సులో చేరిన విద్యార్థులు దేశభవిష్యత్‌ను నిర్దేశించే స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య డ్రైనేజీ ఏర్పాటుకు సహకరించాలని కోరగా, అందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతానన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మండలంలో నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చిన్న కార్యక్రమాలతో ప్రారంభించి, నేడు ఆత్మీయుల సహకారంతో చేపడుతున్న కార్యక్రమం తనలో ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని ఆనందాన్ని నింపిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఠాకూర్ రఘువీర్‌సింగ్ అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 270 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఠాకూర్ ప్రీతిబాయి, సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య, తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ గంగాధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, హెచ్ఎం ఉదయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఫజలుల్లా, నాయకులు శాతాల్ల కాంతయ్య, పొట్యాల మల్లేశం, లోక రవీందర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌ప్రెసిడెంట్ చొక్కారెడ్డి, వీసారపు వెంకటేశం, సూరిశెట్టి రాజేశం, దుగ్యాల శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు


చివరి ఆయకట్టుకు ఎస్సారెస్పీ నీటిని అందించాలి

» బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల రాజనరేందర్‌రెడ్డి

ధర్మారం, జనవరి 2: జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలపై ఆధారపడి పంటలు సాగు చేసుకుంటున్న చివరి ఆయకట్టుదారులకు నీరు అందించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల రాజనరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం మొదట విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం విడుదల చేపిన అతి తక్కువ నీటి విడుదల కారణంగా చివరి ఆయకట్టుకు ఎస్సారెస్పీ నీరు అందేలా లేదని అన్నారు. డీ-83, డీ-86 కాలువ ద్వారా నిరంతరం పది రోజుల పాటు నీటిని విడుదల చేస్తే నారు పోసుకున్న రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నామమాత్రంగా నీటిని విడుదల చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని, రబీ చివరి క్షణంలో వరికి దోమపోటు కారణంగా పెట్టుబడి కూడ అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలువల కింద వ్యవసాయం సాగు చేసుకునే రైతులకు మొదటి దశలోనే కాలువ నీరు అందకపోతే వరి నార్లు ఎండి పోయే ప్రమాదం ఉందని, చివరి ఆయట్టుకు నీరు అందించకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల కుమారస్వామి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు రేండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిథిలావస్థ పాఠశాల గదులను కూల్చివేయాలి..

సుల్తానాబాద్, జనవరి 2: మండల కేంద్రానికి చెందిన ఎంపీపీఎస్ బాలుర పాఠశాల లోని శిథిలావస్థలో ఉన్న గదులను కూల్చివేయాలని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు మంగళవారం కలెక్టర్‌కు పత్రికాముఖంగా విన్నవి స్తున్నాడు. పాఠశాలలో 97 మంది విద్యార్థులు ఉండగా, ఐదు తరగతుల్లో నలుగురు టీచర్లు క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో ఒక గది మాత్రమే బాగుందని, మిగతా నాలుగు గదులు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రమాదం జరిగితే ఏవరు బాధ్యత వహించాలో తెలుపాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు స్పందించి అధి కారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.


కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పాఠశాల గది

సినిమా గైడ్

సంగీత - హలో
శ్రీనివాస- ఎంసిఎ-మిడిల్ క్లాస్ అబ్బాయి

వార్తలు

నాలుగు గ్రామాల్లో భూ ప్రక్షాళన సభలు

ధర్మారం, జనవరి 2: మండలంలోని నాలుగు గ్రామాల్లో మంగళవారం భూ ప్రక్షాళన గ్రామసభలు నిర్వహించారు. పైడి చింతపల్లి, కానంపల్లి, కమ్మరీఖాన్‌పేట, నర్సింగాపూర్‌లలో భూ ప్రక్షాళన గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో రైతులకు సంబందించిన 1-బీ పహణీలను రెవె న్యూ అధికారులు అందజేశారు. గత నెలలో భూ ప్రక్షాళన సభల్లో రైతులు సమర్పించిన అర్జీలను అధికారులు పరిశీలించారు. భూ రికార్డుల్లో నమోదు చేసిన 1-బీ పహణీలను మంగళవారం అధికారులు గ్రామసభలో ప్రకటించారు. అనంతరం రైతులకు పహణీలను అందజేశారు. గ్రామసభల్లో తహసీల్దార్ ప్రసాద్, వీఆర్‌వోలు రాంచంద్రం, ప్రణీత్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

ఐకేపీ ఆపరేటర్ అనిత మృతి పట్ల నివాళులు

ఓదెల, జనవరి 2: సెర్ప్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లా గంగాధరలో ఉద్యోగి అనిత మృతి పట్ల మండల కేంద్రంలో మంగళవారం సిబ్బంది నివాళులర్పించారు. అనిత చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లతామంగేశ్వరి, ఎంఎస్ భవాని, సీసీలు శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజ్‌కుమారి, ఆపరేటర్ పవన్; రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

సుల్తానాబాద్, జనవరి 2: మండలంలోని స్వప్నకాలనీలోని సాయిబాబా దేవాలయంలో మంగళవారం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెలలో వచ్చే పౌర్ణమి రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేసి భక్తులకు అందించారు. ఇందులో జూలూరు అశోక్, బుర్రశ్రీనివాస్, పెగడ చందు తదితరులు పాల్గొన్నారు.

సీఐ ని సన్మానించిన నాయీబ్రాహ్మణ నేతలు

సుల్తానాబాద్, జనవరి 2: వరంగల్ జిల్లాలోని పర్వతగిరి ఎస్ఐగా పని చేస్తూ సీఐగా పదోన్నతి పొందిన వడ్లూరి క్రాంతికుమార్‌ను మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, శ్రీరాముల శివకుమార్, సతీష్, శ్రవన్ పాల్గొన్నారు.

సాగునీరు ఉద్యోగులే కీలక పాత్ర

సుల్తానాబాద్, జనవరి 2: కాలువల ద్వారా సాగునీటిని అందించడంలో తమ సిబ్బంది, ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్సారెస్పీ ఈఈ సతీష్ అన్నారు. స్థానిక ఎస్సారెస్పీ కార్యాలయంలో మంగళవారం నాలుగు మండలాల ఉద్యోగులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ లో కూడా రైతులకు నీటిని అందేలా చూడాలని కోరారు.

ఆంధ్రజ్యోతి 6
వర్తమానం
పెద్దపల్లి • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com

సంతోషంగా ఉంది

మెండె రాజయ్య, జూలపల్లి, రైతు



24 గంటల విద్యుత్ ఇవ్వడం ఆనందంగా ఉంది. రైతులకు ఎలాంటి పనులు ఉన్నా చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. ఏదైనా పని మీద వెళ్లి వచ్చిన తరువాత కూడా విద్యుత్‌తో నీటిని పొలాలకు వినియోగించుకోవచ్చు. రాత్రిపూట విద్యుత్ షాక్‌లు, పాము కాట్లు, కరెంట్ కష్టాలు తీర్చారు.

కష్టాలు గట్టెక్కాయి...



- 24 గంటల విద్యుత్‌తో రైతుల్లో హర్షం
- బావుల వద్ద తప్పనున్న పడిగాపులు
- లోవోల్టేజీకి గుడ్‌బై
- రైతుల పంపుసెట్లకు రక్షణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఇరవై నాలుగు గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రైతులు స్వాగతిస్తున్నారు. అన్నదాతలకు ముఖ్యమంత్రి ఇచ్చిన నూతన సంవత్సర కానుకగా దీనిని స్వీకరిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా కరెంట్ మోటార్ల వద్ద పడిగాపులుకాసి విద్యుదాఘాతంతోనో, పాము కాటుతోనో అకాలమృత్యువుపాలయ్యే ప్రమాదం తప్పిందని రైతులు సంతోషిస్తున్నారు. ఎప్పుడు అవసరమైతే అప్పుడే కరెంట్ మోటార్ వేసుకొని పంట పొలాలకు నీరు పెట్టుకోవచ్చని రైతులు ఆనందపడుతున్నారు. గతంలో నిర్ణీత సమయంలోనే విద్యుత్ సరఫరా చేయడంతో ఒకేసారి అందరు మోటార్లు వేసుకోవడంతో లోవోల్టేజీ సమస్య ఉత్పన్నమై కరెంట్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి వేలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఉండేవని, రిపేర్లు పూర్తయ్యే వరకు పంటలు ఎండిపోయిన సందర్భాలు కూడా తమకు పెట్టుబడులు చేతికి రాకుండా చేశాయని రైతులు గుర్తుచేసుకుంటున్నారు. పగటిపూటే కరెంట్ సరఫరా నుంచి 24 గంటల సరఫరా అనేది తెలంగాణ ప్రభుత్వం సాధించిన ఘనత అని రైతులు అభివర్ణిస్తున్నారు.

- **జిల్లాలో 2,96,732 కనెక్షన్లు**

కరీంనగర్ జిల్లాలో 2,96,732 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. 9 గంటల విద్యుత్ సరఫరా చేసినప్పుడు రోజుకు 9.74 మిలియన్ యూనిట్లు అంటే 495 మెగా యూనిట్ల విద్యుత్ వినియోగమయ్యేది.

- జనవరి 1న ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించగా ఒక రోజులో 12 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అయింది. ఇదేరోజు గత సంవత్సరం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాతో కేవలం 9.46 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. 9 గంటల విద్యుత్ సరఫరాతో పోలిస్తే రోజుకు సుమారు 5 నుంచి 6 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నది.
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 24 గంటల విద్యుత్ సరఫరాతో 974 మెగావాట్ల అత్యధిక విద్యుత్ వినియోగం జరిగింది.
- వ్యవసాయ పంపుసెట్లు అధికంగా ఉన్న కారణంగా 24 గంటల విద్యుత్ సరఫరాతో జిల్లాలో రైతులకు అత్యధిక లాభం జరగనున్నది.
- గత సంవత్సరం రైతులు 10 కోట్ల 70 లక్షల రూపాయలు కస్టమర్ చార్జీలుగా ప్రభుత్వానికి చెల్లించాల్సిరాగా ఇప్పటి వరకు 6 కోట్ల 74 లక్షల రూపాయలు మాత్రం చెల్లించారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో సుమారు 15 కోట్ల పైచిలుకు కస్టమర్ చార్జీల కింద ప్రభుత్వానికి సమకూరే అవకాశం ఉన్నది.
- జిల్లాలో ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటితోపాటు బోరుబావులు, వ్యవసాయ బావుల ఆధారంగా కూడా అత్యధికంగా సాగు చేస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక పంపుసెట్లు ఉన్న జిల్లాగా ఉన్న కరీంనగర్‌కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యధిక లబ్ధి చేకూర్చనున్నది.
- రైతులు ఒకవైపు 24 గంటల విద్యుత్ సరఫరాతో సంతోషపడుతున్నా ఊటబావుల ఆధారంగా సాగుచేసుకునేవారు ఒకింత ఆందోళనకు కూడా గురవుతున్నారు. ఎక్కువ లోతైన బోరుబావులు వేసుకున్నవారు నిరంతర విద్యుత్ సరఫరాతో అత్యధిక భూగర్భజలాలను తోడేస్తే బావుల్లో నీరు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆందోళన పడుతున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



గొప్ప విషయమే..కానీ..

మూల పురుషోత్తంరెడ్డి, ఉత్తమ రైతు అవార్డు గ్రహిత, మంథని.



రైతులకు 24 గంటల విద్యుత్‌ను కేసీఆర్ ప్రభుత్వం సరఫరా చేయడం గొప్ప విషయమే. ఇది రైతులు చాలా రకాలుగా ప్రయోజనం చేకూర్చే అంశం. కాని సాగునీరు, భూగర్భ జలాలు పడిపోయిన ఈ సీజన్‌లో 6-7 గంటలకు మించి ప్రస్తుతం రైతుల బోర్లు, మోటార్లు నడిచే పరిస్థితి లేదు. ఎస్‌ఆర్‌ఎస్‌పీ నుంచి కాలువలకు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి చెరువులు, కుంటలు నింపి, గోదావరినది, వాగుల్లోకి సాగునీడు విడుదల చేయాలి. భూగర్భ జలాల నీటిమట్టం పెరిగితే 24 గంటల విద్యుత్ రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే, వర్షాకాలంలో 24 గంటల కరెంట్ ఇవ్వడం రైతులకు నిజంగా వరం లాంటిదే.

రాత్రివేళ పొలానికి వెళ్లే బాధ తప్పింది

దండె మల్లయ్య, కల్వచర్ల

పొలానికి రాత్రి, పగలు వెళ్లే బాధ తప్పింది. ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. రోజుకు రెండు మూడు సార్లు పొలం వద్దకు వెళ్ళి రావడం ఇబ్బంది ఉండేది.

నీరు లేనప్పుడు 24 గంటలు ఎందుకు

నరహరి రాజిరెడ్డి, నారాయణపల్లి



రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ బాగానే ఉంది. ఖరీఫ్‌కు ముందు వర్షాలు తక్కువగా పడటంతో చెరువులు, కుంటల్లో నీరు లేదు. దీంతో బావుల్లో నీరు అడుగంటి పోయాయి. రోజుకు రెండు, మూడు గంటలు కూడా వరిసాగుకు నీరు పారడం లేదు. 24 గంటలు కరెంట్ ఎందుకు సాగునీటి బావుల్లో నీరు ఉండటం లేదనే సాకుతూనే 24 గంటలు కరెంట్ ఇస్తున్నారు.

కరెంట్ బాధలు తొలిగాయి

మూల రాజిరెడ్డి, కాల్వశ్రీరాంపూర్



ఇరువై నాలుగు గంటల విద్యుత్‌తో కరెంట్ బాధలు తొలిగాయి. 9 గంటల విద్యుత్ ఉన్నప్పుడు మా పంటలకు నీళ్లు పెట్టేందుకు రాత్రి, పగలు ఇబ్బంది పడ్డాం. నాలుగు ఎకరాల వ్యవసాయ భూమితోపాటు బావి ఉంది. 24 గంటల విద్యుత్ వలన పొద్దంతా పంట పొలాలకు నీరు పారించుకోవచ్చు. రాత్రి కరెంట్ తిప్పలు తప్పినాయి. 24 గంటలు విద్యుత్ ఇవ్వడం వలన నాలాంటి రైతులకు ఎంతో ఉపయోగం. విద్యుత్ నిరంతరం ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు.

24కరెంట్ కరెంట్ మంచిదే

గన్ను జలపతిరెడ్డి, అబ్బాపూర్



ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేయడమనే నిర్ణయం మంచిదే. నిరంతరం కరెంట్ సరఫరా చేయడం వలన ఎప్పుడైన పంట పొలానికి నీరు పెట్టుకునే అవకాశం కల్పించారు. గతంలో వ్యవసాయానికి 7, 9 గంటలపాటు కరెంట్ సరఫరా చేస్తున్న సమయంలో విద్యుత్ లోవోల్టేజి కారణంలో మోటార్లు కాలిపోయి తీవ్రంగా నష్టపోయాం. ప్రస్తుతం రైతులకు ఇబ్బంది కల్గకుండ నిరంతరం సరఫరా చేయాలి.

ప్రభుత్వ నిర్ణయంతో కరెంట్ ఆదా

అనవేని సాయిలు, కనుకుల



వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు సరఫరా చేస్తుండటం వల్ల రైతులకు ఇబ్బందులు తగ్గుతాయి. గతంలోలాగా ఆటోమెటిక్‌స్టాటర్లతో ఓ వైపు కరెంట్ వృథాగా ఖర్చయ్యేది. మరో వైపు అవసరం ఉన్నా లేకున్నా నీటి పారకం జరిగి భూగర్భ జలాలు కూడా అడుగంటి పోయేవి. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయం వల్ల ఒక వైపు కరెంట్ ఆదాతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతులకు రాత్రిపూట కరెంట్ కష్టాలు, పాము కాట్ల బెడద తొలగిపోయాయి.

నిరంతర విద్యుత్ సరఫరాతో ధీమా

లగిశెట్టి లింగయ్య, ఓదెల



నిరంతరం విద్యుత్ సరఫరాతో సాగుపై ధీమా ఉంది. గతంలో రాత్రింబవళ్లు మోటార్ల వద్దనే విద్యుత్ కోసం పడిగాపులు కాచాం. ఇప్పుడు ఏ బాధ లేకుండా ఉంది. పంటకు సరిపడు నీరు పెట్టుకొని రావచ్చు. కరెంట్ కోసం ఎదురు చూడకుండా అయ్యింది. బావుల్లో సమృద్ధిగా నీటినిల్వ ఉన్న వారికైతే నిరంతరం విద్యుత్ సరఫరా వందశాతం ఉపయోగపడుతుంది కానీ ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేయకుంటే మళ్లీ విద్యుత్ ఆటంకాలు తప్పేట్టులేదు.

నీటి నిల్వ తగ్గిపోతుందేమో

పల్లె మొగిలి, గోపయ్యపల్లి

24 గంటలు కరెంట్ ఇవ్వడం సంతోషంగా ఉంది. బోర్లు ఉన్నవారు ఎక్కువ నీరు ఉన్నవారు ఎక్కువగా వాడితో చెరువులోని ఇంకిపోయే ప్రమాదం ఉంది. రైతులందరూ, పంటలకు సరిపడ మాత్రమే వాడి మోటార్లు బంద్ చేస్తే బాగుంటుంది.

ఆనందంగా ఉంది

దండెమల్లయ్యగౌడ్, గుండారం

24 గంటల విద్యుత్ ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇంతకు ముందు విడుతల వారిగా విద్యుత్ ఇవ్వడంతో రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లాలంటే భయంగా ఉండేది. ఇప్పుడు 24 గంటల విద్యుత్‌తో రైతులకు సమయానుకూలంగా విద్యుత్ మోటార్లు ఆన్‌చేసుకోవచ్చు.

తప్పిన ప్రమాదం.. దిగబడిన లారీ

సిరిసిల్ల టౌన్,జనవరి 2: సిరిసిల్ల పట్టణంలో ఒక వైపు అభివృద్ధి పనులు కొనసాగుతుండగా మరోవైపు లారీ డ్రైవర్ నిర్ల క్షం వల్ల పెను ప్రమాదం తప్పింది. సోమవారం సిరిసిల్ల పట్టణం లోని కలెక్టరేట్ కార్యాలయానికి అతి సమీపంలోని రాజరాజేశ్వర కాంప్లెక్స్‌లోని వినాయక ఫర్టీలైజర్ దుకాణానికి ఎరువుల సంచు లను తీసుకొచ్చిన ఏపీ 15 వై 6262 నెంబర్ గల లారీ కాంపె ్లక్స్‌లోకి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇటీవలే నిర్మించిన మురికి కాలువలపై వేసిన సిమెంట్ పూర్తిగా గట్టిపడక ముందే దానిపై నుంచి అధికలోడుతో లారీ రావడంతో ఒక్కసారిగా దిగబడిపోయింది. మురికి కాలువపైకి వచ్చాక కూలీనట్లు ప్రమా దం ఏర్పడి ప్రాణనష్టం జరిగేది. దిగబడిన లారీని బయటకు తీ యడానికి నానాతంటాలు పడ్డారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

• బీజేపీ శ్రేణులకు జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీస్ పిలుపు

కరీంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీజేపీ ఐటీసెల్ ద్వారా సమాచారం తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విజయాలను ప్రజల్లోకి తీ సుకెళ్లాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి కైలాష్ విజయ్ వర్గీస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మం గళవారం నగరంలోని శివనరేష్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్‌షాప్ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటి కప్పుడు ఎండగడుతూ పార్టీని బలోపేతం చే సేందుకు కృషి చేయాలన్నారు. పశ్చిమబెంగా ల్‌లో అక్కడి మమతా ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వ విజయాలను ఐటీసెల్ ద్వారా సమాచారం తెలుసుకొని అక్కడ బీజేపీ మహి ళా మోర్చా ప్రచారం చేసినతీరు అద్భుతమని, అది పార్టీకి ఎంతో దోహదం చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూ చించారు. రూపాయికి కిలో బియ్యంలో కేం ద్ర ప్రభుత్వం వాటా 29.67 రూపాయలని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క రూపాయి మాత్రమే ఇ స్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మ హిళా మోర్చా కార్యకర్తలకు సూచించారు. ప్రభు త్వ అసమర్ధ, వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పేం దుకు ఆందోళనలు నిర్వహించాలన్నారు. కేసీఆర్



మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి కైలాస్ విజయ్ వర్గీస్

ఎంతో చమత్కార నాయకుడని బీజేపీతో స్నేహ హస్తం చాచినట్లు వ్యవహరిస్తూ పార్టీని రాష్ట్రం లో బలోపేతం కాకుండా అనేక ఎత్తుగడలు వే స్తున్నారని విమర్శించారు. దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తు న్నారని, మనందరం కూడా ఆయన ఆశయాల కనుగుణంగా ప్రజల మద్దతు పొందాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. కార్యకర్తలు కష్టపడి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరివి వేణుగోపాల్, కో మల ఆంజనేయులు, బాస సత్యనారాయణ, కన్నబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల స్వప్న, సాయిని మల్లేశం, గుజ్జ సతీశ్ రావు, తాళ్లపల్లి హరికుమార్‌గౌడ్, కొట్టె మురళీ కృష్ణ, జేరిపోతుల శంకర్, నాయకులు డి శ్రీధర్, సుంకపాక విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి, రాపర్తి విజయ, ఎండీ బషీర్, బోయినపల్లి ప్రవీణ్‌రావు, జీడి సదయ్య, గంట సుశీల, సుజాతరెడ్డి, అనిత, బిట్టు, జితేందర్ రెడ్డి, వివేక్, బేతి మహేందర్ రెడ్డి, కొండూరి అనిల్, కచ్చు రవి పాల్గొన్నారు.

‘ఇంటింటికీ బీజేపీని విస్తరించాలి’

వేములవాడ: బీజేపీని ఇంటిం టికీ విస్తరించాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని మరింత బ లోపేతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయ పిలుపునిచ్చా రు. వేములవాడ పట్టణ బీజేపీ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం మంగళవారం స్థానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సమావే శానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాటా ్లడారు. దేశంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టుదలతో పనిచేస్తున్నారని, ఇళ్లు లేని వారికి డబుల్ బెడ్ రూంలను మంజూరు చే స్తున్నారని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపి జంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కా ర్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, పరిశీలకుడు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు యాచ మనేని శ్రీనివాసరావు, కూరగాయల శ్రీశైలం, పట్టణాధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

ప్రతి నెలా మూడో శుక్రవారం సదరం క్యాంపు

సుభాష్‌నగర్, జనవరి 2: జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ప్రతి శుక్ర వారం నిర్వహించే సదరం క్యాంపును ఈ నెల నుంచి ప్రతి నెలా మూడో శుక్రవారం నిర్వహిం చనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుహాసిని ఒక ప్రకటనలో తెలిపారు. 19న స దరం క్యాంపును ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వ హించనున్నారని, అర్హత కలిగిన దివ్యాంగులు ఎంపీడీవో, మున్సిపాలిటీ కమిషనర్ ద్వారా టోకెన్ పొంది హాజరు కావాలని సూచించారు.

మధ్యాహ్న భోజన సిబ్బంది వేతనాలు పెంచండి..

• ఎంపీ బి వినోద్ కుమార్

కరీంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మధ్యాహ్న భోజనవసతి కల్పిస్తుం డటంతో ప్రభుత్వ పాఠశాలల మనుగడ కొనసా గుతుందని, మధ్యాహ్న భోజన సిబ్బంది వేతనా లను పెంచాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యు లు బి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరా రు. పార్లమెంట్ రూల్ 377 క్రమము నోటీసు ద్వారా మంగళవారం జరిగిన పార్ల మెంట్ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజ నం వండి పెడుతున్న సిబ్బందికి ఇచ్చే భృతి చాలా తక్కువగా ఉందనే అంశాన్ని ఎంపీ వినో ద్‌కుమార్ లేవనెత్తారు. నిరంతరం శ్రమిస్తు న్న వంట సిబ్బందిని మాత్రం తా త్కాలిక సిబ్బందిగానే పరిగణిస్తూ స్వచ్ఛంద సేవకులుగానే గుర్తి స్తూ కేవలం వెయ్యి రూపాయల గౌరవ వేతనాన్ని మాత్రమే చెల్లి స్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 25లక్షల మంది మధ్యా హ్న భోజన వంట సిబ్బంది ఉన్నారన్నారు. వారికి వేతనాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవా లని వినోద్‌కుమార్ కోరారు.



మాట్లాడుతున్న ఎంపీ

కాల్చి చంపేస్తామని హెచ్చరించడం పరువు నష్టమా?

• దళిత మహిళా ప్రొఫెసర్‌కు రక్షణ కల్పించలేరా..?

• సామాజిక కార్యకర్త దేవి

సుభాష్‌నగర్, జనవరి 2: శాత వాహన యూనివర్సిటీ సంఘటన నే పథ్యంలో సోషల్ మీడియాల్లో కొం దరు వ్యక్తులు ప్రొఫెసర్ సూరెపల్లి సు జాతను గౌరీలంకేశ్‌తో పోల్చుతూ ని న్ను కూడా చంపేస్తామని పోస్టులు పెడితే పరువు నష్టం దావా వేయా లని పోలీసులు సూచించడం సరైంది కాదని సామాజిక కార్యకర్త దేవి, ప్రగ తి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్య క్షురాలు జి ఝాన్సి, రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మషా అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో వారు మాట్లాడారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళితే పరువు నష్టం దా వా వేసుకోవాలని సూచించడం ఎంత వరకు స మంజసమన్నారు. గౌరీలంకేశ్ లాగా నిన్ను కూ డా చంపేస్తామని బెదిరించడం అది క్రిమినల్ చర్యలా కాకుండా పరువు నష్టం కేసులా కనప డుతుందా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో పోలీ స్ వ్యవస్థ చట్టాన్ని అమలు చేయదల్చుకుందా, లేదా అని ప్రశ్నించారు. ఎవరిని కాపాడడం కో సం ఇది పరువు నష్టం కేసని అంటున్నారని ప్ర శ్నించారు. పోలీసులు రాజ్యాంగాన్ని కాపాడద ల్చుకున్నారా లేక మనస్మృతి ప్రకారం నడవద ల్చుకున్నారా అని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్య వస్థను ప్రశ్నించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఒక దళిత మహిళ ప్రొఫెసర్‌ను పని చేయని స్తారా లేక తరిమేయదలిచారా అని ప్ర శ్నించారు. రానున్న రోజుల్లో సుజాతకు కాని దాడులకు గురైన విద్యార్థులకు కాని ఏ చిన్న హాని జరిగినా పూర్తి బాధ్యత తెలంగాణ ప్రభుత్వం, కరీంన గర్ పోలీసులు మాత్రమే అని అన్నా రు. ఇది వ్యక్తిగత వ్యవహారం కాద న్నారు. వనరులను దోచుకుంటూ రాష్ట్రంలో స్త్రీలకు, దళితులకు, ఆదివాసీ హక్కులను హరిస్తూ మానవ హక్కు లకు భంగం కలిగిస్తున్న దొరతనాన్ని సవాలు చేస్తున్నందుకే దాడులు జరుగుతున్నా యని ఆరోపించారు. ఈ దొరతనాన్ని అసహ్యం చుకోవడం వల్లే తెలంగాణ పోరాటం జరిగిం దని ఆ విషయం మర్చి పోయి దొరల రాజ్యాన్నే కొనసాగించాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరు కోరని అన్నారు. చిచ్చు రాజేసింది వారేనని ఆరో పించారు. మనవాదులను అదుపు చేస్తే ప్రజా స్వామ్య హక్కులు కాపాడబడతాయన్నారు. అదుపు చేయలేక పోతే ప్రజలు బజార్లకి వస్తా రని దాని పర్యావసనాలు అనుభవించాల్సి ఉం టుందని హెచ్చరించారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని సూరెపల్లి సుజాతకు రక్షణ కల్పించాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన తామంతా వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామంటే వీధుల్లోకి రావడానికి జడిసి కాదని ఆ పరిస్థి తిని తీసుకు రావద్దని చెప్పుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్య దర్శి రత్నమాల, పర్ స్పెక్టివ్స్ బాధ్యుడు ఆర్‌కె, చైతన్య, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, రచయితి పింగళి చైతన్య, సత్యవతి, ఎస్ఐఒ ప్రతినిధి అబ్దుల్లాహాసిం, యుద్దస్సిర్, దళిత ముస్లిం యునైటెడ్ ఫెడరేషన్ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్, వసీం అహ్మద్, పీడీఎ స్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త దేవి

[redacted] వార్తలు

వేస్ట్‌డీకాంపోజర్ ద్వారా ఎరువులు తయారు చేయవచ్చు

• వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి.ప్రవీణ్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వి.ప్రవీణ్

కరీంనగర్ టౌన్, జనవరి 2: వేస్ట్ డికాంపోజర్ ద్వారా రైతు తనకు తానే స్వ యంగా ఎరువును తయారు చేసుకోవచ్చని జాతీయ సేంద్రీయ వ్యవసాయ కేంద్రం శా స్త్రవేత్త డాక్టర్ వి.ప్రవీణ్ అన్నారు. మంగళ వారం స్థానిక కృషీభవన్ లో గ్రామభారతి, కృషీభవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాస్త్రవేత్తతో వేస్ట్ డీకాంపోజర్‌పై రై తులతో ముఖాముఖీ కార్యక్రమానికి ఆయ న ముఖ్యవక్తగా హాజరయ్యారు. కేంద్ర ప్ర భుత్వం వ్యవసాయ మంత్రిత్వశాఖ నేతృ త్వంలోని జాతీయ సేంద్రీయ వ్యవసాయ కేంద్రం రూపొందించిన వేస్ట్ డీకాంపోజర్ తో పంటకు కావలసిన అన్ని రకాల ఎరువు లను రైతు స్వంతంగా తయారుచేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నా రు. కార్యక్రమ నిర్వహకులు, విశ్రాంత సం యుక్త సంచాలకుడు సముద్రాల జనార్ధన్ రావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ఇది ఒక అద్భుతమైన ఉత్పాదన అని, ప్రకృ తి వ్యవసాయంలోని కృత్రిమ జీవామృతం గా పని చేస్తుందని చెప్పారు. వ్యవసాయం లో ఇంత మంచి మందు మరొకటి లేదని అన్నారు. ఐదు జిల్లా లనుంచి వచ్చిన రైతు లు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్త సమాధా నాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామభా రతి అధ్యక్షుడు కంటె చక్రధర్, కార్యదర్శి కోమటిరెడ్డి రాజారెడ్డి, కోశాధికారి గాలిపల్లి నాగేశ్వర్, కృషీభవన్ చైర్మన్ సిరికొండ కమలాకర్‌రావు, కార్యదర్శి భూంపల్లి మో హన్ రెడ్డి, కార్యవర్గసభ్యులు చెన్నమనేని దామోదర్‌రావు, ఆర్.పరుశరాం, పి.సదాశివ రావు, ఎ.రామయ్య, పడాల గౌతమ్, కల్యా ణపు కనుకయ్య, కొండాల్‌రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ ప్రథమ, తృతీయ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

గణేశ్‌నగర్, జనవరి 2: శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో (బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఏఎల్) డిగ్రీ ఫస్ట్ ఇయర్, థర్డ్ సెమిస్టర్ పరీక్షలు జనవరి 2 మంగళ వారం ప్రారంభమయ్యాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వి రమేశ్, ఉప నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసా ద్‌లు తెలిపారు. మంగళవారం నిర్వహిం చిన పరీక్షల్లో ఎవ్వరూ మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడ లేదని తెలిపారు. అనంతరం వివే కానంద డిగ్రీ, పీజీ కళాశాల, ఆల్ఫోర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి రోజు పరీక్ష ప్రశాం తంగా ముగిసిందన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి

» అణిచివేతకు గురైన అశేష ప్రజానీకంలో ఆణిముత్యం
» నేడు సావిత్రిబాయి పూలే 187వ జయంతి

పెద్దపల్లి కల్చరల్, జనవరి 2: ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సాహసోపేతమైన, ఆదర్శవంతమైన వ్యక్తిత్వం కలిగిన మహిళగా సావిత్రి బాయి పూలేను చెప్పుకోవచ్చు. దేశంలో తొలి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించక ముందే 1848లో తొలి మహిళా పాఠశాలను నడిపిన మహావ్యక్తి సావిత్రిబాయి. తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మపూలే జీవిత భాగస్వామి. దళితులు, బీసీల, రైతుల, కార్మికుల, మహిళల తొలి మానవ హక్కుల సంస్థ సత్యశోధక్ సమాజ్ స్థాపకుడు పూలే నడిపిన సత్యశోధక ఉద్యమాన్ని ప్రోత్సహించడంలో ఆమె కృషి చిరస్మరణీయం.

జననం, చదువు, వివాహం

నిరక్షరాస్యతతోపాటు అజ్ఞానం, మూఢనమ్మకాలు బహుజన సమాజాన్ని చిత్రహింసలు పెడుతున్నాయి. అటువంటి అజ్ఞాన అంధకార యుగంలో వేగు చుక్కలా సావిత్రిబాయి జన్మించింది. మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా ప్రాంతంలోగల శిఖల గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలోగల నాయగావ్‌లో 1831, జనవరి 3న జన్మించింది. తల్లి పేరు లక్ష్మీబాయి, తండ్రి పేరు ఖండోజీ. ఆరు సంవత్సరాల వయస్సు నుంచే సావిత్రిబాయి పొలం పనులు చేయడం మొదలు పెట్టింది.

9 ఏళ్ల వయసులోనే 1840లో పన్నెండేండ్ల జ్యోతిరావుకు ఇచ్చి వివాహం చేశారు. కుటుంబ బాధ్యత అంతా చిన్న వయసులోనే సావిత్రి భుజాలపై పడింది. 1842లో లిజిట్ సాబ్ సహాయంతో పూలే స్కూల్‌కు వెళ్ల ప్రారంభించాడు. ఇంగ్లీష్ నేర్చుకోవడం మొదలు పెట్టాడు. సావిత్రికూడా ఎందుకు నేర్చుకోకూడదు అని పూలే ఆలోచించి తాను నేర్చుకున్న విద్యను సావిత్రికి నేర్పించడంతో మరాఠీలో చదవడం రాయడం గొప్ప మలుపునిచ్చింది. ఒక ఆదర్శ విప్లవ స్త్రీమూర్తిగా సావిత్రిబాయి చరిత్రకెక్కేందుకు వేసిన తొలి అడుగు ఆమె చదువు నేర్చుకోవడం.

20 ఏళ్ల వయసులో జ్యోతిరావుపూలే మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడై అనంతరం ఒక మిత్రుడి సహాయంతో పునాలోని బుధవారం పేట నివాసి భిడే గృహంలో బాలికా పాఠశాలను 1848, జనవరి 1న బాలికా విద్యకోసం దేశంలోనే తొలిసారిగా స్థాపించారు. దీనికి ముఖ్య ఉపాధ్యాయునిగా సావిత్రిబాయిని నియమించగా దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయులురాలిగా చరిత్రకెక్కింది. రచయితగా ఆమె పలు రచనలు చేశారు. దేశ చరిత్రపై పూలే ప్రసంగాలను ఆమె తన సంపాదకత్వంలో ప్రచురించింది. ప్రేమ, అంకితభావం, కర్తవ్య దీక్షలతో సావిత్రిబాయి ప్రజల హృదయాలను గెలుచుకొంది. ఒక మిషనరీలా ఆమె తన సామాజిక లక్ష్యసాధనలో జీవితాంతం నడిచింది పోరాటం చేసింది.


భర్తతో కలిసి స్కూల్‌కు వెళుతున్న సావిత్రి బాయి

ఘనంగా ధనుర్మాస పౌర్ణమి వేడుకలు

జగిత్యాల టౌన్, జనవరి 2: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే సాయిబాబా, అష్టలక్ష్మీ మార్కండేయ వేంకటేశ్వర స్వామి, సీతారామచంద్ర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ధరూర్ క్యాంప్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు గోదా దేవి గాజుల రూపంలో దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి హరీష్, భరతేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, సురేష్ రావు, జలంధర్ రావు, ప్రభాకర్, భారతి తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రేపు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల

అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 2: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల సబ్‌జూనియర్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుంచి బాలబాలికల విభాగాలలో పోటీలను నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి నందెల్లి మహిపాల్ తెలిపారు. అండర్ 10, 12, 14 వయస్సు విభాగాలలో పోటీలను నిర్వహించి ప్రతిభ చాటే క్రీడాకారులను 8, 9 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నామన్నారు. రెండు జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఎంఆర్‌వో జారీ చేసిన జనన ధృవ ప త్రంతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటోతో హాజరు కావాలని కోరారు.

కాకతీయ కాలువకు

నీటి సరఫరా నిలిపివేత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల, జనవరి 2: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మంగళవారం కాకతీయ కాలువకు నీటి సరఫరాను నిలిపివేశారు. రబీ సీజన్ కోసం డిసెంబర్ 25న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు నీటిని విడుదల చేశారు. 9 రోజుల పాటు నీటిని విడుదల చేసిన అధికారులు మంగళవారం నీటి సరఫరాను నిలిపివేశారు. మంగళవారం సాయంత్రంనాటికి ప్రాజెక్ట్ నీటమట్టం 42.452 టీఎంసీ(1076.10 అడుగులు)లుగా ఉంది.

కొండగట్టులో భక్తుల రద్దీ


కోనేరు వద్ద భక్తజనం

మల్యాల, జనవరి 2 : కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వేలాదిగా భక్తులు కొండపైకి తరలివచ్చి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అంజన్న సన్నిధిలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 20 వేల మంది అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్ తదితరులు పర్యవేక్షించారు.

బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల సందడి


బద్దిపోచమ్మ ఆలయంలో బారులు తీరిన భక్తులు

వేములవాడ, జనవరి 2: వేములవాడ బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం నాడు బోనాల భక్తులతో సందడిగా మారింది. సోమవారం నాడు శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆనవాయితీ ప్రకారం మంగళవారం నాడు అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయంలో బోనాల మొక్కు చెల్లించుకున్నారు. ఉదయమే భక్తి శ్రద్ధలతో బోనం వండిన భక్తులు ఊరేగింపుగా బద్దిపోచమ్మ ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పట్టణ వీధుల మీదుగా నృత్యాలు, విన్యాసాలు చేస్తూ బోనంతో ఊరేగింపుగా వెళ్లడం ఆకట్టుకుంది. బోనం మొక్కు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు బారులు తీరడంతో బద్దిపోచమ్మ వీధి కిక్కిరిసిపోయింది.



దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జులై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జులై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగాధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్ లావాదేవీలు లాభిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



ఆంధ్రజ్యోతి
పెద్దపల్లి ● బుధవారం 3 జనవరి 2018



మంచు కురిసే వేళలో..

రైల్వే పట్టాలపై కమ్ముకున్న పొగ మంచు



బస్టాండ్ వద్ద చలి షటర్, మెకానిక్ కార్ఫ్‌తో బైక్‌పై వెళ్తున్న మహిళ

చలి తీవ్రత పెరుగుతోంది.. సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై ఉదయం 8 గంటల వరకు కొనసాగుతోంది... చలితో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు... స్వెటర్లు, గ్లౌజులు, సాక్స్‌లు ధరించి బయటకు వస్తున్నారు. ఉదయం వేళలో రోడ్డు అగుపించకుండ దట్టంగా పొగమంచు కమ్మేస్తోంది. వాహనదారులు లైట్లు వేసుకొని నెమ్మదిగా ప్రయాణించాల్సి వస్తోంది... ఉదయం పల్లె నుంచి పట్టణాలకు వచ్చే పాలు, కూరగాయల విక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు.

- ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి



పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో

లెన్స్ స్టోరీ



గోదావరిఖని, కరీంనగర్ వెళ్లే ఇరువైపుల మంచు పొగతో రోడ్డు



ఐటీఐ గ్రౌండ్‌లో పొగమంచులో జాగింగ్ చేస్తున్న దృశ్యం

శాంతినగర్‌లో చలిమంట కాగుతున్న యువకులు



పెద్దపల్లి-మంథని బ్రిడ్జ్ నుంచి పేరుకున్న పొగమంచు



చింతచెట్టు నీడలో సేద తీరుతున్న గ్రామస్తులు

చింతచెట్లు విరగగాశాయి... దాదాపు 10 ఏండ్ల నుంచి కాత, పూత లేని చింత చెట్లు సైతం ఇప్పుడు కాయలతో అగుపిస్తున్నాయి. కొన్నేళ్ల నుంచి చింతచెట్లకు పూత, కాత లేకుండాపోయాయి. దీంతో ప్రతి ఇంటిలో చింతపండు కొరత తీవ్రంగా ఉండేది. అధిక శాతం దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. ఈయేడు చింత చెట్లకు వాతావరణం అనుకూలించి ప్రతి గ్రామంలో కాయలతో కళకళలాడు తున్నాయి. మరో రెండు నెలల్లో గ్రామస్తులు చింతపండుకు సన్నద్ధం అవనున్నారు. ఎలాంటి చీడ, పురుగు లేకుండా చింతచెట్లు ఏపుగా కాసాయి. ప్రస్తుతం ఓదెల, కనగర్తి, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, కొమిర, కొలనూర్, గుంపుల, గూడెం గ్రామాల్లో చింతలన్నీ కాయలతో బరువెక్కాయి.

-ఓదెల

'చింత' తీరేలా..

- విరగగాసిన చింతకాయలు
- చింతపండుకు కొరత లేదు

ధర ఎక్కువ దొరుకుడు తక్కువ

ఇప్పటి వరకు పట్టుమని 20 కిలోల చింతపండు ఏ దుకాణంలో లభించే పరిస్థితి లేదు. పావుకిలో చింతపండు రూ.30, కిలోకు రూ.120 చొప్పున లభిస్తోంది. ఇక పెండ్లీలు ఉన్నాయంటే చాలు కిరాణదారులకు పండుగే పండుగ. చింత చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. చెట్టు తోడుక నుంచి మొదలుకొని ఆకు, చిగురు, పూత, పిందెలు, కాయలు కింద రాలే వరకు చింత చెట్టు ఉపయోగ పడుతుంది. చింత లేతచిగురు గ్రామీణులకు ప్రీతి వంతం. చిగురు, ఓనకాయలతో కూర, చెట్నీ తయారు చేస్తారు.



చెట్టుకు విరగాసిన చింతకాయలు

వ్యవసాయ విద్య.. మిథ్య..

- హంగులున్నా.. భూమి, చేను, చెల్కలు లేవు
- అధ్యాపకుల్లేక కాంట్రాక్టు బోధన
- హాస్టల్ భవనాలు ఉన్నా కరువైన భోజన వసతి
- విద్యార్థులు డబ్బులు చెల్లిస్తేనే భోజనం

ఫోకస్



సర్దాపూర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం

సిరిసిల్ల రూరల్, జనవరి 2 : సిరిసిల్ల నియోజకవర్గానికి మంజూరైన వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాల కోసం సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామంలో రూ.5.50 కోట్ల తో కళాశాల భవనం, అడ్మినిస్ట్రేషన్ భవనం, రెండు వసతి భవనాలను నిర్మించారు. ఆగస్టు 18న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లు కలిసి ఈ కళాశాల భవ నాన్ని ప్రారంభించారు. సిరిసిల్ల ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో దోహదపడుతుందని మంత్రులు ప్రకటించారు. 2015లో మంజూరైన ఈ కళాశాల కోసం భవనాలను రెండేళ్ల లోనే ఆధునిక వసతులతో నిర్మించారు. 2015లో ప్రారంభమైన ఈ కళాశాలను పట్టణంలోని శాంతినగర్‌లో అద్దె భవనంలో మొదట్లో ఏర్పాటు చేశారు. 50మంది విద్యార్థులతో వ్యవసాయ విద్యను ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌లో 25 మంది విద్యార్థులు డిప్లోమా పూర్తిచేసి వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. రాష్ట్రంలోనే ఈ కళాశాలను ఆదర్శంగా నిలిపారు.

● రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులు

సిరిసిల్ల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి చేరారు. పదోతరగతిలో విద్యార్థులు సాధించిన జీపీఏ ఆధారంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా కౌన్సెలింగ్ చేసి అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఈ కళాశాలలో రాష్ట్రంలోని నలుమూలలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా రెగ్యులర్ అధ్యాపకులతోపాటు వ్యవసాయ క్షేత్రం లేకపోవడంతో విద్యార్థులకు వ్యవసాయంపై పరిజ్ఞానం కరువైపోయింది. కళాశాలలో అర ఎకరం, బయట మరో అర ఎకరం భూమి మాత్రమే ఉంది. పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రత్యేక భూమిని కేటాయిస్తే పంటలపై పరిశోధనలు చేసేందుకు అవకాశముంటుంది.

జిల్లాలో ఏర్పాటు చేసిన

వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలకు ఆధునిక హంగులతో సౌకర్యవంతమైన వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ పాఠాలు బోధించే అధ్యాపకుల లేకపోవడంతో విద్య కుంటుపడుతోంది. కాంట్రాక్టు అధ్యాపకులతో అరకొరగా చదువులు సాగుతున్నాయి. పాలిటెక్నిక్ కళాశాలకు వ్యవసాయక్షేత్రాన్ని కేటాయించకపోవడంతో చేను, చెల్క పంటలపై విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కరువైపోయింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామ వ్యవసాయక్షేత్రంపై ప్రత్యేక కథనం....

● భూమి లేదు.. వ్యవసాయం లేదు..

సర్దాపూర్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని వసతులు కల్పించినా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ క్షేత్రాలు లేకపోవడంతో వ్యవసాయ అనుభవాలు లేకుండా పోయాయి. గత సంవత్సరం డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు క్షేత్ర పరిశీలన కరువైంది. రెండో సంవత్సరంలో 56 మంది విద్యార్థులు చదువుతున్నారు. కళాశాల భవనం కోసం 11 ఎకరాలు కేటాయించారు. విద్యార్థుల క్షేత్రపరిశీలన కోసం భూమి కేటాయించలేదు. దీంతో పిల్లలకు క్షేత్రస్థాయి అవగాహన కరువైపోయింది. మరోవైపు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యాబోధన చేయాల్సి ఉండగా కాంట్రాక్టు అధ్యాపకులు, వ్యవసాయ అధికారులే బోధిస్తున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే డిప్లొమా కోర్సులు సక్సెస్ అవుతాయి. భూముల కేటాయింపులు లేకపోవడంతో విద్యార్థులు బోధనలతోనే సరిపెట్టుకుంటున్నారు.




● ఆధునిక హాస్టల్ వసతి ఉన్నా విద్యార్థులకు కరువైన భోజనం

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో బాలబాలికల కోసం ఆధునిక హంగులతో వసతి భవనాలు నిర్మించినా భోజన సౌకర్యం లేకపోవడంతో ప్రతినెల విద్యార్థులు డబ్బులు చెల్లిస్తూ భోజనం చేస్తున్నారు. హాస్టల్‌లో భోజన వసతిని ప్రభుత్వం ప్రారంభించ కపోవ డంతో ప్రతినెల ఒక్కో విద్యార్థి రూ.2500 చెల్లి స్తేనే వంట మనుషులు భోజనం తయారు చేసి ఉదయం, సాయంత్రం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులకు భోజనం భారంగా మారింది. మంత్రి కేటీఆర్ స్పందించి భోజన వసతిని కల్పించాలి.

భోజనం కోసం అవస్థలు పడుతున్నాం

- మానస, నేరెళ్ల, జగిత్యాల జిల్లా



మాది నిరుపేద కుటుంబం. అతి కష్టం మీద నన్ను తల్లిదండ్రులు చదివిస్తున్నారు. వ్యవసాయ పాలి టెక్నిక్ చేస్తే ఉద్యోగంతోపాటు ఉపాధి దొరుకుతుందనే ఆశతో నాలుగు నెలల క్రితం చేరాను. భోజన వసతి లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నా. మా తల్లిదండ్రులు ప్రతినెల రూ.2500 పంపిస్తేనే భోజనం దొరికే పరిస్థితి ఉంది. కళాశాలలో విద్యతో పాటు భోజన వసతి కూడా కల్పించాలి.

క్షేత్రస్థాయి పరిశీలన కరువైంది

-కె.చందర్, డిండి, నల్లగొండ



మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూనే నా సోదరునితోపాటు నన్ను చదివిస్తున్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదవడానికి కష్టపడ్డాను. ఉపాధ్యాయురాలు మాలతి నా చదువుకు ప్రతినెల ఫీజులు చెల్లించడంతో పాటు భోజనానికి డబ్బులను అందిస్తున్నారు. కళాశాలకు భూములను అందించాలి.

డిప్లొమాతో ఉద్యోగ అవకాశం

- డాక్టర్ సీహెచ్. రమేష్, ప్రిన్సిపాల్



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలున్నాయి. బీఎస్సీ వ్యవసాయ అగ్రికల్చర్‌లో 15 శాతం డిప్లొమా చదివిన వారికి కోటా ఉంటుంది. అంతే కాకుండా విత్తన, పురుగుల మందు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. వీటిని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలి. వ్యవసాయ క్షేత్రం లేకపోవడంతో క్షేత్రపరిశీలన ఇబ్బందిగా మారింది. గ్రామశివారులో రైతులు సాగుచేస్తున్న పంటలపైనే అవగాహన కల్పిస్తున్నాం.

శ్రీరామ సరోవర్ ప్రాజెక్టుతో

రైతులకు ఉపయోగం..

ప్రోగ్రెస్ రిపోర్ట్

- ప్రారంభమైన పునఃనిర్మాణ పనులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: శ్రీరామ పాద సరోవర ప్రాజెక్టు రైతులకు ఎంతో ఉపయోగం కానుంది. ఈ ప్రాజెక్టును 2004లో 80 లక్షలతో పనులు చేపట్టగా, 2010లో వచ్చిన వరదల వలన కట్ట తెగిపోయింది. మూడో విడత మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా కట్ట నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు జరుగుతున్నాయి. నిర్మాణం పూర్తయితే జాఫర్‌ఖాన్‌పేట్, కూనారం, పెద్దరాత్‌పల్లి, ఇదులాపూర్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటల్లో నీరు చేరనుంది. మండలంలోని కూనారం గ్రామపరిధిలోని జాఫర్‌ఖాన్‌పేటలోని గుట్టల ప్రాంతంలో 13 ఏళ్ల క్రితం శ్రీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు చేపట్టారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు చివరి ప్రాంతాలు కావడంతో చివరి భూములకు సమృద్ధిగా నీరు అందలేదు. జాఫర్‌ఖాన్ పేట పక్కన రామగిరి కొండలు ఉన్నాయి. వర్షాకాలంలో గుట్టల ద్వారా వస్తున్న వర్షం నీరు నిల్వచేసి చెరువులు, కుంటలు నింపి సాగు నీరు అందించవచ్చని రిటైర్డ్ టీచర్ దండ నరసింహారెడ్డి అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించాలనే ఆలోచనతో సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. 2004లో అప్పటి ప్రభుత్వం శ్రీరామపాద ప్రాజెక్టు కోసం 80 లక్షలు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో శ్రీ రాముని పాదాల ముద్రలు ఉండటంతో శ్రీరామపాద సరోవర్ అని నామకరణం చేశారు. ప్రాజెక్టు పూర్తిచేసిన తరువాత 2010లో భారీ వరదలతో కట్ట తెగింది. దీంతో ఈ ప్రాజెక్టు పునఃనిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. ఈ విషయంపై శ్రీరామ సరోవర్ చుట్టుపక్కల గ్రామాల రైతులు పలుసార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందన లేదు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన మంత్రి ఈటల రాజేందర్‌కు వివరించారు. స్పందించిన మంత్రి 2016, జూలై 19న శ్రీరామసరోవర్ ప్రాజెక్టును పరిశీలించారు. పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రైతులకు ఇచ్చిన హామీతో మూడో విడత మిషన్ కాకతీయలో భాగంగా 70 లక్షలు మంజూరు చేయించారు. ఈ ప్రాజెక్టుతో మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట, కూనారం, మంగపేట, ఇద్లాపూర్, పెద్దరాత్‌పల్లి, వెన్నంపల్లి గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రామగిరి గుట్ట నుంచి వరదతో ఎన్నో చెరువులకు జలకళ వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు పోలుసముద్రం చెరువు, మర్రి చెరువు, దుంపలకుంట చెరువుతోపాటు కుంటలు నిండనున్నాయి. ఎస్సారెస్పీ డీ-83 కాలువకు చివరి గ్రామాలు కావడంతో శ్రీరామసరోవర్ ప్రాజెక్టులో నిండుగా నీరు ఉంటే డీ-83 కాలువల ద్వారా పంటలకు సమృద్ధిగా నీరు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి కట్ట మరింత ఎత్తు పెంచితే ప్రాజెక్టు నిండా నీరు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.



శ్రీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు జరుగుతున్న దృశ్యం

కట్ట ఎత్తు పెంచితే రామప్ప చెరువును తలపిస్తుంది

- దొమ్మటి శ్రీనివాస్, జాఫర్‌ఖాన్‌పేట



శ్రీరామసరోవర్ ప్రాజెక్టు కట్ట మరింత పెంచితే రామప్ప చెరువు తలపించే రీతిలో నీరు ఉంటుంది. ఈ కట్ట మరింత ఎత్తు పెంచేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ఈ ప్రాంత రైతులకు ఎస్సారెస్పీ నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిధులు మంజూరు చేస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది.

ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేయాలి

- కుర్మశెట్టి చందర్, జాఫర్‌ఖాన్‌పేట



శ్రీరామపాద సరోవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి కట్ట మరింత ఎత్తు పెంచి బలోపేతంగా చేయాలి. ఈ ప్రాజెక్టులో నీరు ఉంటే ఎన్నో పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎస్సారెస్పీ కాలువల నీరు రాకున్నా ఈ నీటిని డీ-83 కాలువలకు మళ్లించుకోవచ్చు. భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలు పండించుకోవచ్చు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ఎప్పుడు జలాశయంలా ఉండేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి.



శ్రీరామ పాద సరోవర్ ప్రాజెక్టు పనులు

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	10.00,3.30,8.40,11.15
PVR	10.40,5.25,8.10,10.50
PVR	బంజారాహిల్స్ - 1.50,10.50
PVR	పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR	10.15,1.35,4.25,8.00,10.50
INOX	ఎ/సి - 2.00,5.20,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20
Cinemas AMEERPET	11.15,8.00,10.40
Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis	10.30,1.20,3.40,7.15
Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
MEGA	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN	10.45,1.50,4.50,7.40,10.40
CINEPRIDE	11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX	- 11.00,1.50,4.50,7.40
ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
RVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట

లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్

వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection

శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణభస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN	10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN	10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ - 11.30,6.30
PVR	11.00,4.30,11.00
PVR	బంజారాహిల్స్ 11.00,7.25
PVR	11.30,5.15,11.00
PVR	1000,1.15,4.30,7.45,11.00
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX	11.00,2.30,6.00,9.30
INOX	10.00,3.10,10.10,
Cinemas AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis	10.30,1.20,7.30,10.45
TIVOLI	- 11.00,4.45,7.40,10.20
Cine Planet	10.35,1.20,7.35,10.20
MEGA	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
T	11.15,2.15,9.15
Cinetown	మియాపూర్ - 11.15,6.15,9.15
RVK MULTIPLEX	ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN	హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్

శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల

పార్థసారధి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES RELEASE

సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 2: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు నెలల కాల వ్యవధిగల సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరి అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ బ్యాచ్ -3 ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు.
డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ఎంట్రెన్స్ ద్వారా అడ్మిషన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఎంట్రెన్స్ ఈ నెల 19న నిర్వహిస్తామన్నారు.
ప్రవేశ రుసుము, ఎంట్రెన్స్ వివరాలకు 9949765315, 9866841329 నంబర్లలో లేదా, ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్, శాతవాహన గ్రంథాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్, కోర్సు సమన్వయకర్త జి కృష్ణారెడ్డి సూచించారు.

బెయిల్ కోసం ఫేక్ ష్యూరిటీలు: కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 2: కోర్టులో నకిలీ ష్యూరిటీలు సమర్పించిన ఇద్దరిపై కరీంనగర్ రెండో ఠాణాలో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా సారంగపూర్‌కు చెందిన కోయిలంపట్టి వెంకటేశ్వర్లు అత్యాచారం కేసులో రిమాండ్ అయ్యాడు. అతనికి బెయిల్ కోసం కరీంనగర్ మండలం ఎలబోతారానికి చెందిన ఎల్కటూరి మహేష్, క్యాదాసి సరిత ఫేక్ సాల్వెంట్ సర్టిఫికెట్లు కోర్టులో సమర్పించారని రెండో ఠాణా సీఐ మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఆ ష్యూరిటీలు నకిలీవిగా గుర్తించారన్నారు. కోర్టు సీనియర్ సూపరిటెండెంట్ మాటేటి రవీందర్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు.

నేడు ఎల్‌ఎండీ నుంచి నీటి విడుదల


నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

తిమ్మాపూర్, జనవరి 2: రబీ పంటలకు ఎల్ఎండీ ద్వారా నీరు ఎప్పుడెప్పుడు విడుదల చేస్తారని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న రైతన్నలకు నీటి విడుదలకు సర్వం సిద్ధం చేశారు. నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఎల్ఎండీ దిగువ మానేరు నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఎల్ఎండీ సామర్థ్యం 24 టీఎంసీలకు గాను 14.408 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నది. ఎల్ఎండీ దిగువకు లక్ష 60 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన లక్ష్యం ఉన్న నీరు కావల్సినంత లేక దిగువకు నీరు తక్కువగానే వదలనున్నారు. దీని ద్వారా నీటి ప్రవాహం తగ్గడం ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం కష్టమే నని అధికారులు తేల్చి చెప్పారు. ఆయకట్టు చివరి భూముల్లో వేసుకునే వరి పంటలకు తాము బాధ్యులం కామని, నీరు ఇవ్వ లేమని ముందే అధికారులు తెలిపారు. 191 కిలోమీటర్ల మేర దాదాపు హుజురాబాద్ వరకు నీరు అందించే అవకాశాలు ఉన్నాయి. బుధవారం మంత్రి ఈటల రాజేందర్ నీటి విడుదల చేస్తారు. ముందుగా 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి సాయంత్రం వరకు 2500 క్యూసెక్కులకు పెంచుతారు. వారబందీ ప్రకారం ఎనిమిది రోజుల ఆన్, 7 రోజుల ఆఫ్ పద్ధతిన నీటి విడుదల చేయనున్నారు. ముందస్తుగా నీటి పారుదల శాఖ అధికారులు మంగళవార నీటిని విడుదల చేయనున్న గేట్లతో సహా ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ కాళిదాసు, ఏఈఈ అంజిమున్నిసా, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, సిబ్బంది లక్ష్మారెడ్డి, నారాయణ, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ రిసెట్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, జనవరి 2: తిమ్మాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచిత శిక్షణ కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా (సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్) అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సంస్థ డైరెక్టర్ పి దత్తాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ (పురుషులు), కంప్యూటర్ హార్డ్ వేర్ అండ్ నెట్ వర్కింగ్ (పురుషులు), దివ్యాంగులకు వారు ఎంచుకున్న కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు ఉండి, తెల్లరేషన్‌కార్డు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని ఆయన తెలి పారు. అభ్యర్థులు 10వ తరగతి మెమో జిరాక్స్, ఆధార్‌కార్డు, 5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతులు కల్పిస్తామన్నారు. వివరాలకు 9949448157, 9849411022 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

పదవీ బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్


బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

పెద్దపల్లిటౌన్, జనవరి 2: పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌గా గంజి శ్రీనివాస్ మంగళవారం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ గ్రేడ్ వన్ మున్సిపల్‌లో మేనేజర్‌గా పని చేసిన శ్రీనివాస్‌ను పదిహేను రోజుల క్రితం ప్రభుత్వం కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ పెద్దపల్లికి బదిలీ చేసింది. ఇక్కడ పని చేసిన సత్యనారాయణను ఎక్కడకు బదిలీ చేస్తారనేది తెలియాల్సి ఉంది. సత్యనారాయణ బాధ్యతలను కమిషనర్ శ్రీనివాస్‌కు అప్పగించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ కమిషనర్‌కు స్వీట్లు తినిపించారు.

రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి..

పెద్దపల్లిటౌన్, జనవరి 2: రైతులు వ్యవసాయ బావుల మోటార్లకు అమర్చుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి ఆన్ ఆఫ్ స్టార్టర్లను అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ సూచించారు. తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనవరి 1 నుంచి రైతులకు ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందజేస్తుందని, నిరంతరం మోటార్లు నడవడం వల్ల కరెంట్ వృథా కావడంతో పాటు భూగర్భజలాలు అడుగంటుతాయని వివరించారు. నాణ్యమైన కరెంట్ అందించేందుకు రైతులు సహకరించాలని ఎస్ఈ కోరారు.

ఖురాన్‌ను దూనం చేసిన వారిని శిక్షించాలని వినతి

పెద్దపల్లిటౌన్ జనవరి 2: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని జామే మస్జిద్‌లో కొందరు వ్యక్తులు చొరబడి ముస్లిం పవిత్ర గంథాన్ని కాల్చివేసిన దుండగులను వెంటనే శిక్షించాలని పాస్ ఈ మిల్లాద్ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ మస్రత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏవో నాగర్జునకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో మత విభేదాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 14 మసీదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దుండగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, ఇమ్రాన్, హసనోద్దీన్ పాల్గొన్నారు.

డీఆర్‌వోగా పద్మయ్య

పెద్దపల్లి జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మంథని ఆర్డీవో పద్మయ్యకు ఇన్ చార్జి డీఆర్‌వోగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. దీంతో ఆయన మంగళవారం రాత్రి పెద్దపల్లి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

గోదావరిఖనిలో నాలాల మళ్లింపు

» గోదావరి కలుషితం కాకుండా చర్యలు..
» జనగామ వద్ద సింగరేణి ఆధ్వర్యంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్

కోల్‌సిటీ, జనవరి 2: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతో గోదావరి నదిలో నీరు నిల్వ ఉంటుంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు, విద్యుత్ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు గోదావరి నదిలోనే కలుస్తుండడంతో కలుషితమవుతోంది. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం నిల్వ ఉన్న నీటిలో విషపూరిత జలాలు కలిస్తే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. రామగుండం కార్పొరేషన్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.200 కోట్ల నిధుల నుంచి రూ.14కోట్లు సీవరేజ్ వ్యవస్థకు కేటాయించారు. 2016-17 నిధుల నుంచి మరికొన్ని నిధులను ప్రతిపాదించారు. దీంతో మల్కాపురం వద్దనున్న ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను వినియోగంలోకి తీసుకురావాలని కార్పొరేషన్ భావిస్తోంది. తద్వారా గోదావరిఖని పట్టణ కాలనీలు, ఎన్‌టీపీసీ పరిశ్రమతోపాటు కాలనీల నుంచి వచ్చే వ్యర్థ జలాలను శుద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కార్పొరేషన్ కాలనీల్లో 80శాతం సెప్టిక్ ట్యాంకులే లేవు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని తీసుకువచ్చి మున్సిపల్ కార్పొరేషనే ఓపెన్ నాలాలకు మళ్లిస్తోంది. దీంతో పట్టణం నుంచి వెళ్లే వ్యర్థ జలాలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి మున్సిపల్ కార్పొరేషన్‌కు హెచ్చరికలు జారీ చేసింది. దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్టు పనులు త్వరితగతిన జరుగుతున్న నేపథ్యంలో ఎస్‌టీపీలను వినియోగంలోకి తీసుకురావడం అనివార్యం అవుతుంది. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రామగుండం, మల్కాపురంలలో గతంలో ఎన్ఆర్‌సీపీ పథకం కింద నిర్మించిన ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. వాటిని వినియోగించడం లేదు. మొదటి దశలో మల్కాపురం ప్లాంట్‌ను వినియోగించాలన్న యోచనలో మున్సిపల్ కార్పొరేషన్ ఉంది. సింగరేణి సంస్థ కూడా మొదటిసారిగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తోంది.

తిలక్‌నగర్, విఠల్‌నగర్, లక్ష్మీనగర్, గాంధీనగర్, హనుమాన్‌నగర్, అడ్డగుంటపల్లి, కళ్యాణ్‌నగర్, ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్, ఫైవింక్లయిన్ తదితర పట్టణ తూర్పు ప్రాంత కాలనీల నుంచి వచ్చే వ్యర్థ జలాలు జీడీకే 2ఏ, 5ఇంక్లైన్ వద్ద గల మోరీల వద్ద గల నాలాల గుండా జనగామ, సుందిళ్ల చెరువుల్లోకి వెళుతున్నాయి. ఈ నీటిని ఆయా గ్రామాల రైతులు వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. వర్షాకాలంలో వ్యర్థ జలాలు నేరుగా గోదావరిలో కలుస్తున్నాయి. జీడీకే 5వ గని స్థానంలో ఫైవింక్లయిన్ ఓసీపీని ప్రతిపాదిస్తుండడంతో ఫైవింక్లయిన్, 2ఏ మోరీ ప్రాంతాల నాలాలను మళ్లించాలని సింగరేణి భావిస్తోంది. ఫైవింక్లయిన్ నాలాను రైల్వే ట్రాక్ పక్క నుంచి తీసుకు వచ్చి 2ఏ నాలాకు కలుపాలని, నాలాను మళ్లించి జనగామ చెరువుకు ఇవతలి వైపు సింగరేణి స్థలంలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మించాలని, శుద్ధి చేసిన నీటిని చెరువుల్లోకి వదలాలని ప్రతిపాదిస్తున్నారు. గోదావరిఖని పట్టణంలో ప్రతి రోజు 40 ఎంజీడీల వ్యర్థ జలాలు వెలువడుతున్నట్టు యంత్రాంగం అంచనా వేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీల్లో నీరు నిల్వ చేసేకన్నా ముందే ఎస్‌టీపీలను వినియోగంలోకి తేవడానికి మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణిలు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.


2ఏ మోరీ వద్ద నాలా

జిల్లా కలెక్టర్‌గా శ్రీ దేవసేన

» ఎట్టకేలకు జిల్లాకు పూర్తి స్థాయి కలెక్టర్
» జిల్లాకు కలెక్టర్ సుపరిచితురాలే..

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా శ్రీ దేవసేనను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఎనిమిది మాసాల అనంతరం ఎట్టకేలకు పూర్తి స్థాయి కలెక్టర్‌ను నియమించడం గమనార్హం. దీంతో జిల్లాలో పరిపాలన గాడిన పడే అవకాశాలున్నాయి. జిల్లాల పునర్విభజనకు ముందు కరీంనగర్ జాయింట్ కలెక్టర్‌గా ఆమె పని చేశారు. జిల్లాకు సుపరిచితులే కావడంతో జిల్లాపై తొందరగా పట్టు సాధించే అవకాశాలున్నాయి. పెద్దపల్లి జిల్లా అయిన తర్వాత ఇక్కడ తొలి కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి అళగు వర్షిణిని నియమించగా, అదే సమయంలో దేవసేనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా నియమిస్తారని అంతా ఊహించారు. కానీ జనగామ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. మే 3న అళగు వర్షిణిని బదిలీ చేసిన తర్వాత జాయింట్ కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డికి ఇన్ చార్జి కలెక్టర్ బాధ్యతలను అప్పగించారు. ఆయన డిసెంబర్ 31 పదవీ విరమణ చేసే వరకు ఆయననే కొనసాగించారు. ఆయన పదవీ విరమణ పొందడంతో మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. మంగళవారం రాత్రి పూర్తి స్థాయి కలెక్టర్‌గా శ్రీదేవసేనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె జిల్లాల పునర్విభజనకు ముందు 2016 జూన్ 24 నుంచి జిల్లాల విభజన వరకు ఉమ్మడి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా 3 నెలల 18 రోజుల పాటు విధులు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ దేవసేన 1996లో గ్రూప్-1 అధికారిగా ఉద్యోగం సాధించారు. తొలిసారిగా హైదరాబాద్‌లో ఆర్‌డీఓగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత జీహెచ్ఎంసీకి ముందు మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్‌గా పని చేశారు. అనంతరం ప్రపంచ బ్యాంకులో మానవ వనరుల విభాగంలో ఓఎస్‌డీగా పని చేశారు. కొద్ది రోజులు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో కార్యదర్శిగా కూడా విధులు నిర్వహించారు. 2008లో ఐఏఎస్‌గా కన్ఫర్మేషన్ పొందారు. 2014 వరకు కేంద్ర ఎన్నికల సంఘంలో పని చేయగా, ఆ తర్వాత నుంచి వెయిటింగ్‌లో ఉన్నారు. 2016 జూన్ లో 23న ఉమ్మడి కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా జిల్లాల విభజన వరకు పని చేయగా, ఆమెను జనగామ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. ముక్కుసూటి తనంతో వ్యవహరించే ఆమెకు అక్కడి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో వివాదాలేర్పడ్డాయి. జనగామ పట్టణంలో గల చెరువు శిఖం భూముల ఆక్రమణల గురించి వివాదం ఏర్పడింది. ఒకరికొకరు సవాళ్లు విసురుకోవడం గమనార్హం. మొత్తంగా దూకుడుగా వ్యవహరించే ఆమె జిల్లాకు కలెక్టర్‌గా నియమితులయ్యారు. కరీంనగర్ జాయింట్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేయడంలో కీలకంగా వ్యవహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వ్యవహరిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ఇక్కడనే ఎక్కువగా జరుగుతుండగా ప్రాజెక్టుకు ఇంకా అదనంగా అవసరమయ్యే భూ సేకరణ చేయాల్సి ఉన్నది. భూసేకరణపై శ్రీదేవసేనకు అపారమైన అనుభవం ఉన్న దృష్ట్యా ఆమెను ఇక్కడికి బదిలీ చేసినట్లుగా తెలుస్తున్నది.

జిల్లాను అభివృద్ధి బాటలో నడపాలి..

పెద్దపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా అధికారులు సమన్వయంతో, కష్టపడి పని చేసి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలని ఇన్ చార్జి జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. జిల్లా కలెక్టర్‌గా, జాయింట్ కలెక్టర్‌గా అదనపు బాధ్యత లను నిర్వహిస్తున్న మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన సమావేశ మందిరంలో అధికారులతో సమావేశమై పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేస్తేనే ఆయా శాఖల్లో అనుకున్న లక్ష్యాలు సాధించగలరని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల వద్దకు చేరినప్పుడే అధికారులు నిజమైన ప్రజాసేవ చేసిన వారవుతారని అన్నారు. అధికారులు పనిని, వ్యక్తిగత జీవితాన్ని, ఉద్యోగ బాధ్యతలను సమానంగా భావించి విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికారులు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, యాసంగిలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. జిల్లాలోని ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన వారికి అందించేలా కృషి చేయాలని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా అధికారులు మరియు జిల్లాలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి డీఆర్వో పద్మయ్య, పెద్దపల్లి ఆర్డీఓ అశోక్‌కుమార్, జిల్లా అధికారులు డాక్టర్ రాజన్న, ప్రేమ్ కుమార్, రాజవీర్, మల్లేశం, ప్రమోద్ కుమార్, తిరుపతి రావు, రవీందర్, సుదర్శన్, వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏఓ నాగార్జున, కవిత, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి రాంకిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఈద శంకర్ రెడ్డి

జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించి కార్యాలయానికి వచ్చిన మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌ను ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య మర్యాద పూర్వకంగా కలిసి బొకేలు అందించి అభినందనలు తెలిపారు.

రేపు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

పెద్దపల్లి కల్చరల్, జనవరి 2: పెద్దపల్లిలోని ఆర్యవైశ్య భవన్‌లో గురువారం ఉదయం 10.30 గంటల నుంచి స్వామి వివేకానంద 155వ జయంతి ఉత్సవాలను గాయత్రి విద్యాసంస్థలు, నేషనల్ యూత్ ప్రాజెక్టు తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అల్లెంకి శ్రీనివాస్, యాదవ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా 'జాతి నిర్మాణంలో యువత' అనే అంశంపై సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రముఖ గాంధేయవాది, శాంతి దూత డాక్టర్ సేలం నంజుండయ్య సుబ్బారావు హాజరవుతున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, యువత, ఎన్‌జీవోలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

'పద్మశాలీలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదు'

» 12న పోపా ఎన్నికలు

పెద్దపల్లి టౌన్ జనవరి 2: పద్మశాలీలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని పద్మశాలి ప్రొఫెషనల్స్ అండ్ అఫిషియల్స్ అసోసియేషన్ నాయకులు మటేటి శంకర్, సిరిమల్ల జయరాములు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇప్పటి వరకు సర్పంచ్, ఎంపీటీసీ జడ్పీటీసీలకే పరిమితమయ్యారని ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో అవకాశం కల్పించాలని సూచించారు. చేనేత వృత్తి అంతరించిపోయి కుటుంబాలన్నీ దీనస్థితిలో ఉన్నాయని, అప్పుల పాలై ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. గోదావరిఖనిలో 1985 అక్టోబర్ 2న పోపా ఆవిర్భవించిందని, ప్రస్తుతం 1,300 మంది సభ్యులతో సంఘం కొనసాగుతుందని వివరించారు. ఈ నెల 12న మార్కండేయ శివాలయం కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జిల్లా పోపా ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల అధికారులుగా జయరాములు, బూర్ల లక్ష్మీనారాయణలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రాములు, అనుమ రాజయ్యలు, సురేందర్, మూర్తి, దామోదర్, మాటేటి శ్రీనివాస్, గెండేటి ప్రభాకర్, శంకర్ పాల్గొన్నారు.

సీఐఎల్ సీఎండీ పదవికి శ్రీధర్ దరఖాస్తుకు గ్రీన్‌సిగ్నల్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: సీఐఎల్ సీఎండీ పదవికి దరఖాస్తు చేసుకున్న శ్రీధర్‌కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఎన్.శ్రీధర్ ప్రస్తుతం సింగరేణి సీఎండీగా పని చేస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఖాళీగా ఉన్న కోల్ ఇండియా సీఎండీ పదవికి దరఖాస్తు చేసుకున్నారు. సింగరేణిలో 2017 డిసెంబర్ 31తో ఆయన పదవి కాలం ముగిసింది. దీంతో సింగరేణి సీఎండీ శ్రీధర్ కోల్‌ఇండియాకు చేసుకున్న దరఖాస్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ లేఖ పంపింది.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

» ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్

శ్రీరాంపూర్; జనవరి2: ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో కాంట్రాక్టు కార్మికుల సదస్సులో ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులు చేసే పనిని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నారన్నారు. సింగరేణిలో 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు చేసే పనిని గతంలో పర్మినెంట్ కార్మికులు చేసేవారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పనిచేయిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. 2016 అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ఒకే పరిశ్రమలో రెండు రకాల వేతనాలు ఉండరాదని పేర్కొందన్నారు. శ్రమదోపిడీ బానిస విధానం అవుతుందని తీర్పు ఇచ్చిందని శ్రీనివాస్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టీఆర్ఎస్ నాయకులు ఎన్నికల సమయంలో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం కోసం ఐఎఫ్‌టీయూతో మరిన్ని సంఘాలు ఈ నెల 29న అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మానందం, డివిజన్ నాయకులు నర్సయ్య, శంకర్, యాదగిరి, పోశం, నూనె రమేష్, రాజం, రాజేందర్, రాజకళ, శోభ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్

రిటైర్డ్ కార్మికులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 2: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను అధికారులు, తోటి కార్మికులు సన్మానించారు. కృషిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీహెచ్ సుధాకర్‌రెడ్డి (హెడ్‌ఓవర్‌మెన్), మారెపల్లి రాజిరెడ్డి (ఫిట్టర్), మహ్మద్‌తాజుద్దీన్ (ఈపీ ఆపరేటర్), కుక్కనారాయణ (ఈపీ ఆపరేటర్), ఎరుకల పోషం(జనరల్‌మజ్దూర్),గోపాల్(జనరల్‌మజ్దూర్)లను శాలువాలతో సన్మానించి, వారికి రావాల్సిన టర్మినల్‌బెనిఫిట్స్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ వెంక టయ్య, సేఫ్టీఅధికారి రాముడు, టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

'నాణ్యమైన రక్షణ పరికరాలను అందించాలి'

కాకతీయఖని, జనవరి 2: సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలను అందించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేల్‌పీ(కేటీకే 8వ) గనిని ఐఎన్‌టీయూసీ నాయకులు సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నేతలు రాజేందర్, సమ్మిరెడ్డి మాట్లాడుతూ మ్యాన్‌వేలోని కంప్యూటర్ సరిగా పనిచేయకపోవడంవలన ఇన్, ఔట్ మాస్టర్లలో అయోమయం చోటు చేసుకుందని కార్మికులు తెలిపారని అలాగే ప్రస్తుతం కార్మికులకు అందిస్తున్న బూట్లు నాణ్యత కొరవడుతుందని, రెండు నెలలకే చిరిగిపోయి పాడైపోతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన బాట కంపెనీ బూట్లను అందించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన పనిముట్లు అందించక పోవడంతో విరిగిపోతున్నాయని, క్యాంటీన్‌లో యునిట్లు పెంచాలని కార్మికులు కోరుతున్నారని తెలిపారు. చలిరోట్లు బ్యాంక్‌హెడ్‌పైన పనిచేసే కార్మికులకు అందించక పోవడంతో కార్మికులు చలికి వనుకుతూ అనారోగ్యానికి గురవుతున్నారని, వారికి చలికోట్లు అందించాలన్నారు. అలాగూ రాత్రి షిఫ్ట్‌సైతం క్యాంటీన్ తెరిపించాలని కార్మికులు కోరుతున్నారని, కార్మికుల సౌకర్యార్థం క్యాంటిన్ తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే.హెస్సెన్, కుడుదుల శంకర్, ఎమ్డీ.రఫీ, ఎన్.రాజయ్య, రహిమొద్దిన్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఉద్యోగులు పనితీరును మెరుగుపర్చుకోవాలి'



సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్, జనవరి2: ఉద్యోగులు తమ పనితీరు మెరుగు పర్చుకోవాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని వివిధ అధికారుల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీఎం సుభాని మాట్లాడుతూ సివిల్ పనులు అసంపూర్తిగా ఉండటం సరికాదన్నారు. వెంటనే ఆయా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛపక్వాడ లాంటి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థ కూడా వీటిని అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యాలయాలను ప్రతి ఒక్క అధికారి శుభ్రంగా ఉంచుకోవాలని, పనికి రాని ఫైళ్లను తీసి వేయాలని ఆదేశించారు. వైరింగ్, , ఫ్లోరింగ్ తదితర పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్ కుమార్, డీవైజీఎం సివిల్ శ్రీనివాసరావు, ఎస్ఈ రామకృష్ణ, కృష్ణారెడ్డి, పీఎం తుకారం, అనిల్‌కుమార్, ఉదయ్‌మోహన్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గ్రాట్యుటీని ఏడాదికి నెల జీతంతో లెక్కకడితేనే ప్రయోజనం

● ప్రస్తుత విధానంతో అతి తక్కువ మంది కార్మికులకు లబ్ధి

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన రూ.20లక్షల గ్రాట్యుటీకి సంబంధించి బొగ్గు బావుల్లో ప్రయోజనం తక్కువ మందికే కలిగే అవకాశం ఉంది. రిటైర్డ్ కార్మికులకు ఈ పరిధిలో వచ్చే వారికి కూడా అతి తక్కువే లభిస్తుంది. 30సంవత్సరాల సర్వీస్‌ను ఏడాది చొప్పున నెలకు ఉద్యోగి పొందే జీతంలో సగం జీతంతో గ్రాట్యుటీ లెక్కకడతారు. అనంతరం సర్వీస్‌ను నెల జీతంతో లెక్క కడతారు. దీని వల్ల సీనియర్లకు సైతం రూ.12,13,14,15 లక్షలు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. 30 సంవత్సరాల సర్వీస్ తర్వాత పూర్తి ఏడాదికి ఒక నెల జీతం చొప్పున గ్రాట్యుటీకి లెక్కకడతారు. దీని వల్ల సీలింగ్ రూ.10 లక్షలకు ఎత్తివేసినప్పటికి ప్రయోజనం తక్కువ మందికే కలుగుతుంది. అయితే ప్రారంభం నుంచి పాత లెక్కలను పక్కకు పెట్టి 30 సంవత్సరాల సర్వీస్ తర్వాత అమలు చేస్తున్న నెల జీతం సర్వీస్ లెక్కను మొదటి సంవత్సరం సర్వీసు నుంచే నెల జీతం లెక్క కడితే ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది.

దీంతో చాలా మంది సింగరేణి కార్మికులంతా తమకు పాత లెక్కలు వదిలేసి కొత్త లెక్క ప్రకారం పూర్తి జీతంతో గ్రాట్యుటీని లెక్క కట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ దిశగా కార్మిక సంఘాలు కృషి చేయాలని కోరుతున్నారు.

సీలింగ్‌ను ఎత్తివేయాలి..

కోటిలింగం, టీబీజీకేఎస్ నేత

మొత్తానికే సీలింగ్‌ను ఎత్తివేసి గ్రాట్యుటీని మొత్తం సర్వీస్‌లో ఏడాదికి ఒక నెల జీతం లెక్క కట్టి ఇవ్వాలి. అలా చేస్తే తప్ప మెజారిటీ కార్మికులకు లాభం జరగదు. రూ. 20 లక్షలకు కూడా సీలింగ్ ఉండవద్దు. ఈ పద్దతి పాటిస్తే కింది స్థాయి ఉద్యోగులకు కూడా ప్రయోజనం జరుగుతుంది. లేని పక్షంలో 30 ఏండ్ల సర్వీస్‌ను ప్రతీ ఏడాది సగం నెల జీతంతో లెక్కకడితే పెద్ద ప్రయోజనం ఉండదు.

'పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం చర్యలు'

మందమర్రి, జనవరి2: మందమర్రిలో పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం కృషి చేస్తుందని ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్కులో అన్న రకాల మొక్కలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మొక్కల పెంపకం ద్వారా మంచి గాలి పీల్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పార్కు ఏర్పాటుతో సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, సిబ్బందికి కొంత ఆహ్లాదకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.

అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంతో సాధ్యమన్నారు. పార్కు ఏర్పాటుకు కృషి చేసినటువంటి సిబ్బందిని, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌డీవైజీఎం రాజశేఖర్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



పార్కును ప్రారంభిస్తున్న జీఎం రాఘవులు

బిట్స్

జీఎం కార్యాలయంలో క్యాంటీన్ల ఏర్పాటు

మందమర్రి, జనవరి2: మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది కోసం క్యాంటీన్‌ను సోమవారం అధికారులు ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ఏర్పాటు వల్ల ఉదయం పూట అధికారులు, సిబ్బందికి టిఫిన్ భుజించే సౌకర్యం ఏర్పడింది. అంతేకాకుండా మధ్యాహ్నం టిఫిన్ తీసుకెళ్లని వారికి ఈ క్యాంటీన్ ఎంతగానో దోహదపడనుంది.

'రిటైర్డ్ కార్మికులను పట్టించుకోని యాజమాన్యం'

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి2: సింగరేణిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతున్నదని పలువురు రిటైర్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కాలనీలో సమావేశమైన రిటైర్ కార్మికులు యాజమాన్య వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 30, 35 ఏళ్ళు సంస్థ అభివృద్ధికి కృషిచేసిన తమ కు సంస్థనుండి రావాల్సిన బకాయిల చెల్లింపులో కాలయాపన చేస్తున్నట్టు పేర్కొన్నారు. సకలజనుల సమ్మెలో పాల్గొన్న తమకు సమ్మెకాలపు వేతనాలు చెల్లించలేదన్నారు. సీఎం కేసీఆర్ రిటైర్ కార్మికుల గోడుపట్టించుకోవాలని కోరారు. ఈసమావేశంలో రిటైర్డ్ కార్మికులు కొండ్రసత్యానారాయణ, కుమారస్వామి, కొంరయ్య, కోట మల్లయ్య, బాలయ్య, సాంబమూర్తి, పుల్లయ్య, శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

కోల్‌సిటీటౌన్, జనవరి2: మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వాలంభన సాధించి అన్ని రంగాల్లో రాణించాలని సింగరేణి ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని విఠల్‌నగర్‌లోని గ్రంథాలయంలో మంళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం విజయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరం మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను ఆదర్శ మహిళలుగా రాణించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సేవా సమితి సభ్యురాలు గండ్ర రేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం డాక్టర్ రవి పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష

కాకతీయఖని, జనవరి 2: ఏరియాలోని గనుల్లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకతలపై ఏరియాలోని అధికారులతో జీఎం కొండయ్య మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు గనుల్లో ఉత్పత్తి పెంచి లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. డిసెంబర్ మాసంలో ఉత్పత్తిలో వెనుకబాటుకు గల కారణాలు, జనవరి నెలలో ఉత్పత్తికి ఎదురయ్యే సవాళ్లపై చర్చించారు. జనవరి నెలలో కేటీకే ఓసీపీ-2లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం రవీందర్ ఏరియా పర్సనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది

2. శీర్షికా పద్ధతిలో లోపం
1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
4) పైవన్నీ

3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
2) విద్యార్థికి విసుగు రావచ్చు
3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
4) మనో వైజ్ఞానికంగా తగినది

4. శీర్షికా పద్ధతిలో లాభం?
1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు

5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
1) మనో వైజ్ఞానిక ఆధారాలు
2) అభ్యసన అనుభవాలు
3) భాషా శైలి 4) విజయ జ్ఞానం

6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి

7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

8. కిందివాటిలో రచయిత లక్షణం?
1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
4) పైవన్నీ

9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
1) ఉపయోగితా సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
4) విరామ సమయ సద్వినియోగ సూత్రం

10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి

11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3

12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 140 మార్కులు
3) 110 మార్కులు 4) 120 మార్కులు

13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 1200 మార్కులు 2) 300 మార్కులు
3) 250 మార్కులు 4) 350 మార్కులు

14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 150 మార్కులు
3) 200 మార్కులు 4) 50 మార్కులు

15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 40 మార్కులు 2) 100 మార్కులు
3) 150 మార్కులు 4) 50 మార్కులు

16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి

17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
1) చారిత్రక 2) శీర్షిక
3) ఏక కేంద్ర 4) శాఖాంతర

18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
3) గెస్టాల్ట్ వాదం
4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏకకేంద్ర
3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి

20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్ర
3) రుతు క్రమ 4) సమైక్య

21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్రక
3) రుతు క్రమ 4) సమైక్య

22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

25. COPES ముఖ్య ఉద్దేశం?
1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
2) మౌళిక భావనలను పెంపొందించడం
3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం

26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
1) లాటిన్ 2) గ్రీక్
3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం

28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) వెన్నింగ్ హామ్
3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్

30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్

33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977

34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
3) సామాజిక వనరుల సద్వినియోగం
4) చిన్న కుటుంబ భావన

35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
1) 80, 20 2) 20, 80
3) 70, 30 4) 50, 50

36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
1) 3 2) 5 3) 7 4) 10

37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
1) కొఠారి కమిషన్
2) మాధ్యమిక విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ

38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
1) కృత్య కేంద్రీకృత సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) అనుభవ సామర్థ్యం సూత్రం
4) వ్యవస్థీకరణ సూత్రం

39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం

40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
1) అనుభవ సామర్థ్య సూత్రం
2) వ్యవస్థీకరణ సూత్రం
3) దూరదృష్టి సూత్రం
4) పరిరక్షణ సూత్రం

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
1) వ్యవస్థీకరణ సూత్రం
2) అనుభవ సామర్థ్య సూత్రం
3) మార్పునకు అనువుగా ఉండటం
4) ఏదీ కాదు

42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి

43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
1) ఏక కేంద్ర 2) చారిత్రక
3) ప్రక్రియ 4) శీర్షిక

44.అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి

45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి

46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి

48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి

49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి

50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

కరాటే క్రీడాకారులను అభినందించిన సీపీ



క్రీడాకారులను అభినందిస్తున్న సీపీ విక్రమ్

లక్ష్మీనగర్, జనవరి 2: ఢిల్లీలో ఇటీవల జరిగిన 3వ సౌత్ ఏసియన్ ఇంటర్నేషనల్ కరాటే కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2017లో గోదావరిఖనికి చెందిన క్రీడాకారులు సత్తాచాటారు. అండర్-11 స్పారింగ్‌లో అన్నమాచార్య, అండర్-12లో ఎండీ హమీజా రిజ్వాన గోల్డ్‌మెడల్ సాధించారు. అండర్-11 స్పారింగ్‌లో ఏ మణికంఠ, ఎస్‌కే యాసిర్ సిల్వర్‌మెడల్, అండర్-8లో ఎస్‌కే షమీమ్, ఎండీ జాఫర్, రహమాన్ బ్రాంజ్‌మెడల్ సాధించారు. నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్ దేశాల నుంచి సుమారు 2వేల మంది క్రీడాకారులు పాల్గొన్నట్టు కుంగ్ ఫూ మాస్టర్స్ రాజేశం, రాములు తెలిపారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను మంగళవా రం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ అభినందించారు.



ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ